




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 30, ఏప్రిల్ 2026 | 16 పేజీలు






2లో

## ఈ ఇసుక విధానానికి అడ్డేవరు...!

**జిల్లాలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా**

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ ఇసుక అమలుకు ఆదేశాలు**

**ఈ ఇసుక విధానంను అమలు చేయక పోవడంలో అంతర్యం ఏంటి.**

**ఇందిరమ్మ ఇండ్ల ముసుగులో.. ఇసుక పక్కదారి..**

**కమీషన్ల మత్తులో ఖాకీలు**

**ప్రభుత్వ పనుల పేరిట పర్మిషన్లు.**

**వెంచర్లకు అమ్ముకుంటున్న వైనం**

ప్రభుత్వ నిబంధనలు గాలికి ఎగురుతున్నాయి.. అధికార పార్టీ నేతల కన్ను పడితే చాలు వాగులు, వంకలు గుల్లవు తున్నాయి. జిల్లాలోని చిట్యాల, టేకుమట్ల, కాటారం, మల్హార్, మొగుళ్లపల్లి మండలాల్లో ఇసుక మాఫియా పంజా విసురుతోంది. ప్రభుత్వం పారదర్శకత కోసం ఈ ఇసుక విధానాన్ని ప్రకటించి నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పాత కూపన్ల దందా, ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది.

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త



# ఈ ఇసుక విధానంకు అడ్డేవరు...!

**జిల్లాలో యేధేచ్ఛగా సాగుతున్న**

**అక్రమ ఇసుక రవాణా**

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ ఇసుక**

**అమలుకు ఆదేశాలు**

**ఈ ఇసుక విధానంను అమలు**

**చేయకపోవడంలో అంతర్యం ఏంటి...**

**ఇందిరమ్మ ఇండ్ల ముసుగులో..**

**ఇసుక పక్కదారి..**

**కమీషన్ల మత్తులో ఖాకీలు**

**ప్రభుత్వ పనులపేరిట పర్మిషన్లు...**

**వెంచర్లకు అమ్ముకుంటున్న వైనం**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 29:

ప్రభుత్వ నిబంధనలు గాలికి ఎగురుతున్నాయి.. అధికార పార్టీ నేతల కన్ను పడితే చాలు వాగులు, వంకలు గుల్లవుతున్నాయి. జిల్లాలోని చిట్యాల, టేకుమట్ల, కాటారం, మల్హార్, మొగుళ్లపల్లి మండలాల్లో ఇసుక మాఫియా పంజా విసురుతోంది. ప్రభుత్వం పారదర్శకత కోసం ఈ ఇసుక విధానాన్ని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పాత కూపన్ల దందా, ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. ఈ అక్రమ వ్యాపారం వెనుక ఒక అదృశ్య శక్తి జిల్లా యంత్రాంగాన్ని శాసిస్తుండటంతో సామాన్యులకు ఇసుక దొరకడం గగనమైపోతోంది. ఇందిరమ్మ ఇండ్ల పేరిట తీసుకున్న ఇసుక లబ్ధిదారులకు అందడం లేదు. ప్రభుత్వ పనుల పేరిట తీసుకుంటున్న ఇసుక పర్మిషన్లతో యేధేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.

**మండలాల వారీగా సాగుతున్న అక్రమ పర్వం..**

జిల్లాలోని ఐదు ప్రధాన మండలాల్లో ఇసుక దందా నెట్‌వర్క్ విస్తరించిన తీరు భీతి గొల్పుతోంది. చిట్యాల, టేకుమట, మొగుళ్లపల్లి, కాటారం, మల్హార్‌రావుల్లో విస్తరించి ఉన్న పెద్దవాగు, చిన్నవాగు, మానేరు వాగుల నుంచి ఉదయం, రాత్రి వందలాది ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నాయి. ముఖ్యంగా అధికారపార్టీ నేతలు అక్రమంగా ఇసుకను తరలిస్తూ నేతలు సొమ్ము చేసుకుంటున్నారు. పగలు అనుమతులు ఉన్నట్లు నటిస్తూ, రాత్రి వేళల్లో ఎటువంటి కాగితాలు లేకుండా భారీగా ఇసుకను టాక్టర్లల్లో తరలిస్తున్నారు. వానకాలంలో వర్షాల వల్ల ఇసుకదొరకాక డిమాండ్ ఏర్పాడే అవకాశం ఉండటంతో ఇసుక డంప్‌లను రహస్యంగా ఏర్పాటుచేస్తున్నట్లు సమాచారం. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇందిరమ్మ ఇండ్లు... అవినీతికి అసలు ముసుగు...!**

పేదల సొంతింటి కల కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ పథకం అక్రమార్కులకు వరప్రసాదంగా మారింది. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారుల పేరుతో అధికార పార్టీ నేతలే దరఖాస్తులు చేసుకుని ఆ లబ్ధిదారులకు తెలియకుండానే వారి పేరు మీద ఇసుకను తోడేసి, బయట మార్కెట్‌లో ట్రాక్టరుకు రూ. 5,000 నుంచి రూ. 5,500 వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఇంటికి 8 ట్రాక్టర్ల చొప్పున అనుమతులు ఇస్తుంది. ఒక కూపన్ పేరిట ఒక్క ట్రిప్ మాత్రమే తరలించాల్సి ఉంటుంది. కానీ ఒక్క కూపన్‌పై 3నుంచి 4 ట్రిప్పులు తరలిస్తున్నారే ఆరోపణలున్నాయి. మరోవైపు ప్రభుత్వ పనుల పేరిట ఇసుక పర్మిషన్లు తీసుకొని అక్రమార్కులు బహిరంగా మార్కెట్‌లోకి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

**నిబంధనలకు విరుద్దంగా పర్మిషన్లు**

జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొంత మంది అధికారులు తమ పరిధికి మంది వ్యవహరిస్తు ఇసుక పర్మిషన్లు జారీ చేయడంలో తమ టాలెంట్‌ను చూపిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈ వ్యవహారం గట్టిగానే జరుగుతుంది. మునిసిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఓ ప్రభుత్వ పనికి ఇసుక కోసం మున్సిపాల్ కమీషనర్ రూల్స్ బ్రేక్ చేసి స్వయంగా చిట్యాల తహసీల్దార్‌కు లేటర్ రాయడంతో వివాదం రేగింది. ప్రభుత్వ పనుల కోసం ఇసుక అవసరం



అయితే సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీఓ)కు సంబంధిత అధికారులు లేటర్ రాయాల్సి ఉంటుంది. అప్పుడు ఆర్డీఓ క్వారీలు ఉన్న తహసీల్దార్‌కు లేఖపూర్వకంగా ఆదేశాలు జారీ చేసి ఇసుక సరఫరాకు అనుమతులు ఇస్తారు. అలాంటిది భూపాలపల్లి మునిసిపాలిటీ కమీషనర్ అలాంటిదేమి ప్రొసిజర్ పాటించకుండా సంబంధిత తహసీల్దార్‌కు లేటర్ రాయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక కోసం ఈ ఇసుక విధానంలోనే వెళ్లాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన తరువాత కుడా అధికారులు మ్యానువల్‌గా ఇసుక పర్మిషన్లు ఇవ్వడంలో ఉన్న అంతర్యాం ఏంటో ఎవరికి అర్థం కావడం లేదు. మరో పనులు ఆగొద్దు అనే ఉద్దేశ్యంతో ఇచ్చిన ఇసుక పర్మిషన్లు పక్కదారి పడుతూ అక్రమార్కులు ఇసుకను అమ్మి సొమ్ము చేసుకోవడం కోసం ఉపయోగపడుతున్నాయి.




**ఈ ఇసుకకు బ్రేకులు వేస్తున్న ఆ నేత ఎవరు?..**

సాంకేతికతను జోడించి, ఆన్‌లైన్ ద్వారా ఇసుక బుకింగ్ చేసుకునే ఈఇసుక విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. కూపన్ల ద్వారా జరిగే అవినీతికి అడ్డుకట్ట వేయడమే దీని ప్రధాన ఉద్దేశం. కానీ, జిల్లాలో ఈ విధానం అడుగు ముందుకు పడటం లేదు. దీని వెనుక జిల్లాకు చెందిన ఓ ప్రముఖ రాజకీయ ప్రజాప్రతినిధి ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల కోసం కూపన్లు ఇవ్వాల్సిందే అని పట్టుబడుతుండటంతో ఏం చేయాలో తెలిక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి ఈ ఇసుక విధానం అమలు చేయాలని ఆదేశాలు ఒక వైపు సదరు ప్రజాప్రతినిధి కూపన్లు ఇవ్వాల్సిందే అని చేస్తున్న ఒత్తిళ్ల మధ్య ఏం చేయాలో తెలిక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వంలో తనకు ఉన్న పలుకుబడితో జిల్లాకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయిస్తా అని చెబుతున్నప్పటికి క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం నిర్మాణ రంగానికి ఊతమిచ్చేందుకు 2026లో ఇసుక ధరలను తగ్గించింది. 2025లో మెట్రిక్ టన్నుకు రూ.1,600 ఉండగా, 2026లో దీనిని రూ. 1,450కి.... తగ్గించారు. జిల్లాలో కావాల్సిన ఇసుక నిల్వలు ఉన్నాయి. ఈ ఇసుక వల్ల ఇసుక అక్రమ మార్గం వైపు మల్లకుండా కేవలం నిజమైన లబ్ధిదారులకే ఇసుక లభించే అవకాశం ఉంది. తద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం వచ్చే అవకాశాలే ఎక్కువ. ప్రభుత్వ ఖజానాకు లబ్ధి చేకురే ఈ ఇసుక విధానంను అడ్డుపడుతున్న సదరు ప్రజాప్రతినిధి వ్యవహారంను నిఘా వర్గాలు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. మరోవైపు పక్కజిల్లాలో ఈ ఇసుక విధానం అమలులో ఉండటం జిల్లా అధికార యంత్రాంగంపై ఒత్తిడి పడుతుంది. దీంతో మే నెల మొదటి వారంలో జిల్లాలో ఈ ఇసుక విధానం అమలులోకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి.

**నిద్రపోతున్న నిఘా వ్యవస్థ..**

చెక్ పోస్టులు ఉన్నా, సీసీ కెమెరాలు ఉన్నా ఇసుక తరలింపు ఆగడం లేదు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వ్యవస్థలన్నీ ఈ దందాలో భాగస్వాములయ్యాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కూపన్లను పరిశీలించడంలో సిబ్బంది చేస్తున్న నిర్లక్ష్యంకు అక్రమ ఇసుక రవాణాకు ఊతం ఇస్తోంది. ఇసుక ట్రాక్టర్ల నుంచి కొంత మంది ఖాకీలకు నెలవారి వసూళ్ళ వెలుతున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రభాతవార్త క్షేత్రస్థాయిలో పరిశీలించగా చిట్యాల, టేకుమట్ల, కాటారం, మల్హార్, మొగుళ్లపలి ఇసుక రవాణా ఒక జాతరలా సాగుతోంది.. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చిట్యాల, టేకుమట్ల, కాటారం, మల్హార్, మొగుళ్లపల్లి మండలాల్లో ఇసుక రీచ్‌లపై ఆకస్మిక దాడులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఇసుక సాఫ్ట్‌వేర్‌ను వెంటనే అందుబాటులోకి తెచ్చి అక్రమాలకు పాల్పడుతున్న వారికి ఆగడాలకు చెక్ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

---

## గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

సంగెం ప్రభాతవార్త:



గుడుంబా దందా నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు అయ్యాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సంగెం ఎస్ఐ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రోజువారీగా తమ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో తండా పరిసర ప్రాంతాల్లో గుడుంబా కాస్తున్న సమాచారం మేరకు మండల పరిధిలోని వికెఎన్ తండా నుండి పంట చేనులవైపు ద్వారా వికెఎన్ తండాకు చెందిన గుగులోత్ శ్రీను తమ బైక్‌పై రోడ్డు వైపుగా రాగానే పెట్రోలింగ్ చేస్తున్న వాహనాన్ని చూసి తన బైక్‌ను టర్నింగ్ చేసి స్పీడ్‌గా వెళ్తున్న క్రమంలో బైక్‌ను వెంబడించగా తన బైక్‌ను వదిలేసి పారిపోయాడని ఎస్ఐ తెలిపారు. అతనికి చెందిన హీరో హెచ్ఎఫ్ డిలక్స్ బైక్‌ను, 10వేల విలువ చేసే 25 లీటర్ల గుడుంబాను పట్టుకుని, సీజ్ చేసామని, బైక్‌ను స్టేషన్‌కు తరలించి, అతనిపై కేసు నమోదు చేసామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామాలల్లో, తండాలల్లో గానీ గుడుంబా కాసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటు, అదేవిధంగా గ్రామాల్లో కిరాణా షాపులు నడిపించే వ్యాపారస్తులు గానీ బెల్లం విక్రయించినట్లయితే వారిపై చట్టపరంగా పీడీ యాక్ట్ కేసులు పెట్టి జైలుకు తరలిస్తామని ఆయన హెచ్చరించారు.

## పుష్ప రథ సేవపై భద్రకాళి అమ్మవారి ఊరేగింపు

ఏప్రిల్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

పుష్పరథ సేవపై భద్రకాళి అమ్మవారి ఊరేగింపు బుధవారం వైభవంగా సాగింది. చరిత్రప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు బుధవారం తో పదకొండవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం 0400 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత ఉదయం అమ్మవారికి శరభవాహన సేవ సాయంకాలం పుష్పరథ సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉభయదాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల (పురగిరి క్షత్రియ) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా పెరిక కులస్తులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడినది. అనంతరం బలిహరణ జరిపి శరభవాహనసేవ నిర్వహించారు. ఈ వాహన సేవలో భక్తులు వందలాదిగా భద్రకాళీ శరణం మమ "శరభ శరభ" అంటూ జరిపిన నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. తర్వాత మోటపలుకుల శ్రీనివాస శర్మ కృష్ణవేణి దంపతుల సౌజన్యంతో దాదాపు 1000 మంది భక్తులకు మహాన్నదానం ఏర్పాటు చేశారు. బుధవారం కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పెరిక కుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు మద్దా లింగయ్య పాల్గొనగా బ్రహ్మోత్సవములలో పాల్గొన్న పెరికకుల ప్రముఖులలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, కోకాపేట్ భవన్ చైర్మన్ సుందరి వీర భాస్కర్, అసోసియేషన్ అధ్యక్షులు సుందరి ఆనంద్, కేత విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కందుల సంధ్యారాణి, వరంగల్ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం, న్యాయవిభాగ కన్వీనర్ అల్లం నాగరాజు, కుంచాల రఘు, బల్హారి రవికుమార్, ప్రచార కార్యదర్శి బంధు శ్రీధర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రామినేని రాజేష్ కుమార్, గౌరవ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, వరంగల్ అధ్యక్షులు అల్లం రాజేష్ వర్మ, గౌరవ అధ్యక్షులు బరుపటి గోపి, హనుమకొండ ప్రధాన కార్యదర్శి నల్లపు కోటేశ్వర్, కోశాధికారి బుద్దె గణేష్, శ్రీధర్ల ఈశ్వర్ కుమార్, అచ్చ జగదీశ్వర్, చిట్టిబొమ్మల భిక్షపతి, తీర్థాల పురుషోత్తం, దొమ్మటి భాస్కర్, బిళ్ళ సుదర్శన్, వరంగల్ ప్రధాన కార్యదర్శి ఎంబాడి అమరేందర్, వనపర్తి ధర్మరాజు, బెదడ వీర, వెంకటేష్ లు మరియు అనేకమంది పెరిక కులస్తులు పాల్గొన్నారు. అంతేకాక వివిధ జిల్లాల పెరిక కుల సంఘ ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం అమ్మవారి పుష్పరథ సేవ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యవమున అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడింది.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**కొడకండ్ల ఏప్రిల్ 29 , ప్రభాతవార్త:**

బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కొడకండ్ల గురుకుల విద్యార్థినులు వరుసగా 4వసారి వంద శాతం ఉత్తీర్ణతతో పాటు జిల్లా స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నట్టు ప్రిన్సిపల్ టీ.దిలీప్ కుమార్ తెలిపారు. పి. సహస్ర రెడ్డి 584, టి. హరిణి 583 మార్కులు సాధించారు మొత్తం 77 మందికి 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో 38 మంది విద్యార్థినులు 550 పైగా మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాలలో 100 ఫలితాలు సాధించింది. 91 మంది పరీక్షకి హాజరవగా 91 మంది




పాసయ్యారు. వీరిలో 554 మార్కులతో అలేఖ్య 540 మార్కులతో వి.బిందు 536 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారు. అదేవిధంగా 500 కు పైన 19 మంది విద్యార్థులు మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ భాను ప్రసాద్ తెలియజేశారు. మండలంలో మొత్తం 8 ప్రభుత్వ పాఠశాలల నుండి 382 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలకు హాజరవగా 381 మంది 99.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. 584 మార్కులతో టీజీఆర్ఎస్ కొడకండ్ల విద్యార్థిని ఎం.సహస్ర రెడ్డి మండలటాపర్ గా నిలువగా, అదే పాఠశాలకు చెందిన టీ.హరిణి 583 మార్కులతో ద్వితీయ స్థానం,ఎంజేబీ మొండ్రాయి విద్యార్థిని పి.సుప్రజశ్రీ 581 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంతటి అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ ఈ ఫలితాలకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ఎంఈవో గ్రేస్ కేజియారాణి కృతజ్ఞతలు తెలిపారు.

# మక్కల కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి..

**రఘునాథపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

ఇటీవల కంచనపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో చెపట్టిన మక్కల కొనుగోలు కేంద్రంలో గత 15రోజులుగా బర్దాన్లు లేక మక్కల కొనుగోలు నిలిచి, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సంబంధిత శాఖ అధికారులు రైతుల ఆవేదనను అర్థం చేసుకొని సమస్యను వెంటనే పరిష్కరించి కొనుగోలు ప్రారంభించాలని సిపిఐ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బుధవారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేష్ సందర్శించగా కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న రోజు అవస్థలను, వారి గోడును వెళ్ళబోసుకున్నా రు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కంచనపల్లిలో అట్టహాసంగా ప్రారంభించిన మక్కల కొనుగోలు కేంద్రం నేడు



రైతుల పాలిట శాపంగా మారి మక్క రైతులు కొనుగోలు కేంద్రం వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు కొనుగోలు ఎప్పుడు ప్రారంభిస్తారోనని మండు టెండలో ఎదురు చూస్తూ నరక యాతన అనుభవిస్తూ పడి గాపులు కాస్తున్నారు.గత 15రోజులుగా గబ్బేట,కోడూరు, కన్నయపల్లి, బాంజీపేట గ్రామాలకు చెందిన 351మంది రైతులు మక్కలు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి నిర్వాహకు లు బార్ధన్ కొరత ఉండటంతో రైతులనే తెచ్చుకోవాలని చెప్పి చేతులు ఎత్తేయడంతో కొనుగోలు నిలిచి, రైతులు మక్కలను అకాల వర్షం భారీ నుండి పంటను కాపాడుకోలేక రోజు ఆకాశానికేసి చూస్తూ భయంతో అవస్థలు పడుతున్నారు. వర్షాలు పడి మక్కలు నీట మునిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని అయన తెలిపారు. కాబట్టి సంబంధిత శాఖల అధికారులు వెంటనే మక్కలు కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అయన ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రైతులందరిని ఏకం చేసి వారికి న్యాయం జరిగే వరకూ పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వారిలో సిపిఐ పార్టీ కంచనపల్లి గ్రామ కార్యదర్శి పసుల దానియేలు,సుద్దాల శ్రీకాంత్,గొంగళ్ళ డేవిడ్,గబ్బెట, కోడూరు,కన్నయ్యపల్లి కంచనప ల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శంకర్‌గౌడ్ బలిదానంతో దిగొచ్చిన ప్రభుత్వం

**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు 32 డిమాండ్ల పరిష్కారం కోసం ఏప్రిల్ 22 నా తలపెట్టిన సమ్మె శంకర్ గౌడ్ ఆత్మబలిదానంతో ప్రభుత్వం పరిష్కార మార్గం చూపిందని, ఆయన బలిదానంతో 39 వేల ఆర్టీసీ కుటుంబ సభ్యుల కుటుంబాలలో వెలుగులు నింపాడని నర్సంపేట ప్రయాణ ప్రాంగాణాని కోలా శంకర్ గౌడ్ ప్రయాణ ప్రాంగణంగా నామకరణ చేయాలని తెలంగాణ ఆర్టీసీ బాధిత ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ దుగ్గు రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ముతోజుపేట లో శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్టీసీ రిమూవల్ కార్మికుల సహకారంతో 30 వేల రూపాయలను శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్టీసీ బాధిత ఉద్యోగుల సంఘ సభ్యులతో అంద జేశారు. బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజికవేత్త బక్క జడ్సన్, రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ మోహన్ రావు, ఆర్టీసీ బాధితుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగేశ్వర్ మాట్లాడుతూ సమ్మె డిమాండ్‌లో ఉన్న 32 సమస్యలను వెంటనే పరిష్కరించి 24 డిమాండ్ గా ఉన్న రిమూవల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని శంకర్ గౌడ్ కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం



కల్పించాలని ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగస్తుల నుండి ఒకరోజు వేతనం బాధిత శంకర్ కుటుంబానికి అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బాధిత ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జమాల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, కార్యదర్శి కంచర్ల స్టాలిన్, జాయింట్ సెక్రెటరీ రేగుళ్ల అశోక్ వైస్ ప్రెసిడెంట్ లింగాల కిరణ్ కుమార్, పర్వతాలు మల్లికార్జున్, ములుగు మల్లిక, శ్రీలత, శోభారాణి, రజిత, పాల్గొన్నారు.

# దుగ్గొండిలో పదిలో వంద శాతం ఉత్తీర్ణత

**దుగ్గొండి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మార్చిలో జరిగిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో 280 మంది పది పరీక్షకు హాజరైనారు. బుదవారం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌లో 18మంది పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. జనగాం కావ్యశ్రీ 566 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 71మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. నూనవత్ లోకేష్




560 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచారు. దుగ్గొండి హైస్కూల్‌లో 21మంది పరీక్షలకు హాజరుకాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కందికొండ లోకేష్ 554 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ స్వామి అన్నారు. మహ్మదాపురం హైస్కూల్‌లో 9మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. తిమ్మంపేట హైస్కూల్‌లో 17మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ తెలిపారు. తొగర్రాయి హైస్కూల్‌లో 13మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. లక్ష్మీపురం హైస్కూల్‌లో 800 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులు 44మంది హాజరుకాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. నాచినపల్లి హైస్కూల్‌లో 15మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఆదర్శవాణి ఇంగ్లీషుమీడియం పాఠశాలలో 64 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖాధికారి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# వెల్దిమోడల్ స్కూల్‌లో వంద శాతం ఉత్తీరత

**రఘునాథపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**




పదోతరగతి పరీక్షల ఫలితాల్లో రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల నుంచి పరీక్షలకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించి, వంద శాతం ఫలితాలతో అరుదైన విజయాన్ని నమోదు చేశారు. విద్యార్థులు కేవలం ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాకుండా, అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. దుబ్బాక అక్షయ్ కుమార్ 531 మార్కులు, శాగ దిలీప్ కుమార్ 518 మార్కులు, గందె రితిక 511 మార్కులు, ఎలబోయిన శ్రవణ్ 509 మార్కులు, కొయ్యడ భరత్ 506 మార్కులు, నక్కీర్త రిషిత 506 మార్కులు, పెంతల రష్మిత 502 మార్కులు ఈ అద్భుత ఫలితాలపై పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయ బృందం ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇంతటి ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు.

# పదవ ఫలితాల్లో మెరిసిన జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థులు

**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**




పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో మండలంలోని మహేశ్వరం గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ సత్తా చాటుకున్నారు.ఈ సందర్భంగా విడుదలైన ఫలితాల్లో 600 మార్కులకు గాను దినేష్ 549 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. వైష్ణవి 542 మార్కులు, హాసిని 506 మార్కులు, ప్రియాంక 502 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. వీరి విజయంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను కూడా ఆమె అభినందించారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ఉన్నత విద్యలోనూ రాణించి పాఠశాలకు మరిన్ని విజయాలు తీసుకురావాలని కోరారు.

# త్రాగునీటికి దిక్కులేని పెద్ద ఆసుపత్రి

**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లాలో మెడికల్ కాలేజీకి, ఆస్పత్రిని 100 ల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి అభివృద్ధి చేశామని చెప్పుకునే ప్రభుత్వాలు చెప్పుకోవడానికే కొండ నాలుకకి మందు వేస్తే ఉన్నా నాలుక పోయింది అన్నట్లు ఉందని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో త్రాగడానికి త్రాగు నీరు లేని పరిస్థితి ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి వైఫల్యం అని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్క కాటుకు గురై చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడానికి వెళ్లిన సందర్భంలో అక్కడ చికిత్స పొందుతున్న వారు ఇక్కడ త్రాగడానికి కనీసం బుక్కడు మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పడం జరిగింది. అక్కడ ఉన్న సూపరిడెంట్, ఆర్ఎంఓలతో అక్కడ ఉన్నా రోగులు పడుతున్నా ఇబ్బందులను చెప్పి ,వెంటనే సంబంధిత అధికారులు దృష్టి పెట్టి అక్కడ మంచి నీటి ఏర్పాటు చెయ్యకపోతే మేమే స్వయంగా ఏర్పాటు చేస్తామన్నారు.




## వల్లెంకుంట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మల్హర్ రావు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



మండలంలోని వల్లెంకుంట గ్రామంలోప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కటకం స్వప్న నరేష్ మరియు వార్డ్ మెంబెర్స్ తో కలసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ప్రతి గింజను కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గద్దం పోచయ్య, మాజీ పీ ఏ సి ఎస్ డైరెక్టర్స్ బొమ్మ రమేష్ రెడ్డి, కటకం శ్రీనివాస్, మాజీ సర్పంచులు రమేష్, బాద్రపు సమ్మయ్య మరియు సొసైటీ సిఈఓ సంతోష్, రైతులు, హమాలీలు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## కట్టకిందపల్లిలో తీరిన తాగునీటి కష్టాలు

**కొత్త బోర్ వేయించిన సర్పంచ్**

**మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సమస్యకు శాశ్వత పరిష్కారం**

**సర్పంచ్ ఎన్నం సునీత నరేష్ చొరవపై గ్రామస్తుల హర్షం**

**మహాముత్తారం, ఏప్రిల్ 29, ప్రభాత వార్త**

మహాముత్తారం మండలంలోని నర్సింగపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కట్టకిందపల్లి గ్రామంలో గత కొంతకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు చెక్ పడింది. స్థానిక సర్పంచ్ ఎన్నం సునీత నరేష్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో గ్రామస్తుల నీటి కష్టాలు తీరాయి.

**యుద్ధప్రాతిపదికన చర్యలు...:** కట్టకిందపల్లిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, ఆమె తక్షణమే స్పందించారు. ఈ సమస్యను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి కొత్త బోరు ఏర్పాటుకు అవసరమైన సహకారాన్ని అందించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు, సర్పంచ్ సమన్వయంతో యుద్ధప్రాతిపదికన బోరు బావిని తవ్వించి, తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. తమ గ్రామంలో ఏళ్ల తరబడి ఉన్న నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ విన్నపాన్ని మన్నించి నిధులు కేటాయి ంచిన మంత్రి శ్రీధర్ బాబుకు, నిరంతరం శ్రమిస్తూ పనులు పూర్తి చేయిం చిన సర్పంచ్ ఎన్నం సునీత నరేష్‌లకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మత్తుతో జీవితం అంధకారంపలిమెల ఎస్సై రమేష్

**సర్వాయిపేటలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు**

**పలిమెల, ఏప్రిల్ 29, ప్రభాత వార్త :**



యువత మాదకద్రవ్యాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పలిమెల ఎస్సై జే. రమేష్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల పరిధిలోని సర్వాయిపేట గ్రామంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై గ్రామ ప్రజలకు, యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి చీడపురుగులా చుట్టుకున్న గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం.....మత్తు పదార్థాల వాడకం వల్ల కాలేయం, గుండె, మెదడు సంబంధిత వ్యాధులు వస్తాయని, శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా కుంగిపోతారని ఎస్సై హెచ్చరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారు నేరాల వైపు మళ్లే ప్రమాదం ఉందని, తద్వారా కుటుంబ గౌరవం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవు. యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి, క్రీడలు మరియు చదువుపై దృష్టి పెట్టాలి." నిఘా ఉంచాలి.. సమాచారం ఇవ్వాలి... అని ఎస్సై ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సర్వాయిపేట గ్రామ సర్పంచ్ లంగారి రాజు మాట్లాడుతూ.. గ్రామాన్ని డ్రగ్స్ రహిత గ్రామంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలిమెల పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొని డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు.. మత్తు వద్దు భవిష్యత్తు ముద్దు"అంటూ చేసిన నినాదాలు ప్రజలను మేల్కొలిపినాయి.

## 100శాతం ఉత్తీర్ణత తో మెరిసిన కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాల

**జిల్లా పరిషత్ పాఠశాల టాపర్ గా నిట్టూరి అక్షయ**

**పాఠశాల యాజమాన్యానికి అభినందనలు వెల్లువ**

**మహాదేవపూర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో, ప్రభంజనం సృష్టించారు, బుధవారం తెలంగాణ ప్రభుత్వం, విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100శాతం ఫలితాలు సాధించారు, వీరిలో పాఠశాల టాపర్ గా నిట్టూరి అక్షయ 545 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది రెండవ స్థానంలో వి నవ్యశ్రీ 530, కె రమణి 508, మూడో స్థానంలో నిలిచారు, పాఠశాలలో 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా పరిషత్ పాఠశాల కీర్తిని పెంచారు, 100శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసరి అన్నపూర్ణ, రాజేందర్, సువర్ణ, హర్షం వ్యక్తం చేశారు కాళేశ్వరం పాఠశాల ఉపాధ్యాయుల బృందానికి అభినందనలు వెలువెత్తుతున్నాయి.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్29, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ అన్నారు. గత 37సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి పదవీ విరమణ పొందిన పంజాల లింగమూర్తిని బుధవారం మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఉన్నతమైన విలువలను పెంపొందిస్తుందని, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పెన్షన్ బకాయిలు అందకపోవడంతో ఇప్పటి వరకు 93మంది మరణించారిన వీరి మరణం ప్రభుత్వ హత్యలుగా భావించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పదవీ విరమణ పొందిన వారి బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమ గోవర్ధన్, మురళీధర్‌స్వామి, అశోక్, వెంకన్న, మాలోతు వెంకన్న పాల్గొన్నారు.



# పత్తి పంట మిగిల్చిన కన్నీరు

**అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య**

**కాటారం, ఏప్రిల్ 29, ప్రభుతవార్త**

రెండేళ్లుగా సాగు చేసిన పత్తి పంట వరుసగా నష్టాలను మిగిల్చడంతో, పెరిగిన అప్పుల భారం భరించలేక ఓ రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన కాటారంలో చోటుచేసుకుంది.

**వరుస నష్టాలతో కుంగిపోయిన రైతు...**

కాటారం మండలానికి చెందిన రత్న సంజీవ్ (50), రెడ్డిగాండ్ల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన భార్య పుష్పలతతో కలిసి వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తమకున్న రెండెకరాల భూమితో పాటు, గ్రామానికి చెందిన మరో వ్యక్తి వద్ద మూడెకరాల భూమిని కౌలుకు తీసుకుని గత మూడేళ్లుగా పత్తి సాగు చేస్తున్నారు. అయితే, గత ఏడాది పత్తి దిగుబడి సరిగ్గా రాకపోవడంతో సుమారు రూ. 3,00,000 వరకు నష్టం వాటిల్లింది. ఈ ఏడాది కూడా పంట ఆశించిన స్థాయిలో పండకపోగా, పెట్టుబడుల కోసం చేసిన మరో రూ. 2,00,000 అప్పు మిగిలింది. దీంతో మొత్తం రూ. 5 లక్షల వరకు అప్పులు పేరుకుపోయాయి.

**మద్యానికి బానిసై.. మనస్తాపంతో తనువు చాలించి..!**

పెరిగిన అప్పులను ఎలా తీర్చాలో అర్థం కాక సంజీవ్ గత కొంతకాలంగా తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలోనే మద్యానికి బానిసైన ఆయన, జీవితంపై విరక్తి చెంది మంగళవారం (ఏప్రిల్ 28) మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన నివాసం వద్దే గడ్డి మందు (మిల్కిట్) తాగారు. అది గమనించిన భార్య పుష్పలత, స్థానికులైన రత్న రమేష్, మహేందర్ సాయంతో వెంటనే 108 అంబులెన్స్‌లో కాటారం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



**చికిత్స పొందుతూ మృతి....**

పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు బాధితుడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో సంజీవ్ తుదిశ్వాస విడిచారు. తమకు ముగ్గురు బిడ్డలు ఉన్నారని, అందరికీ వివాహాలు అయ్యాయని, భర్త మరణంపై తమకు ఎవరి మీద అనుమానాలు లేవని భార్య పుష్పలత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుని దేహానికి శవపంచనామా నిర్వహించి న్యాయం చేయాలని ఆమె పోలీసులను కోరారు.

# ఫలితాల్లో ములుగు జిల్లా నెంబర్ వన్

**99.30శాతంతో**

**రాష్ట్రంలోని జిల్లాకి అగ్రస్థానం**

**మంత్రి సీతక్క,గత జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయ కృషి ఫలితమేనన్న డిఇఓ సిద్ధార్థ రెడ్డి**

**ఏజెన్సీ ప్రాంతంలో విద్య వ్యవస్థ బలోపేతానికి కలెక్టర్ దివాకర టిఎస్,డీఈవో సిద్ధార్థ రెడ్డి సేవలు భేష్.**

**ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త ఏప్రిల్ 29:

రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా ఘన విజయాన్ని సాధించింది. జిల్లాలో మొత్తం 99.30 శాతం ఉత్తీర్ణత నమోదు కావడంతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచి మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యాశాఖ పటిష్ట పర్యవేక్షణ కలిసి ఈ విజయానికి దోహదపడ్డాయి.

**అందరి అధికారుల సమన్వయ కృషి ఫలితమే ఇంతటి ఘన విజయం.డిఇఓ సిద్ధార్థ రెడ్డి.**

జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి పాఠశాలలో నాణ్యమైన బోధన, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, పరీక్షల ముందు మోడల్ టెస్టులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ప్రతిభను మెరుగు పరిచామని వివరించారు. ఉపాధ్యాయుల కృషిని సమన్వయం చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేయడం వల్లే ఈ అత్యుత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ అనేకసార్లు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని స్వయంగా పరీక్షించారని తెలిపారు. మంత్రి సీతక్క పాఠశాలల పనితీరుపై సమగ్ర సమీక్షలు నిర్వహించి, సంబంధిత విద్యాశాఖ అధికారులకు విలువైన సూచనలు చేసినట్లు చెప్పారు.విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడంలో కలెక్టర్ చూపిన చొరవ, ఉన్నతాధికారులకు చేసిన దిశానిర్దేశాలు, సమయానుకూల మార్గదర్శకాలు, విద్యార్థులు తల్లిదండ్రుల సహకారం ఇవన్నీ కలిసే నేడు ములుగు జిల్లాను పది ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెట్టాయని డీఈఓ సిద్ధార్థ రెడ్డి స్పష్టం చేశారు.



**ఏజెన్సీ ప్రాంతంలో విద్య వ్యవస్థ బలోపేతానికి మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టిఎస్,డీఈవో సిద్ధార్థ రెడ్డి సేవలు భేష్.**

**ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి.**

జిల్లా మంత్రి దనసరి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక మారుమూల ఏజెన్సీ ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రం లోనే పదవ తరగతి ఉత్తీర్ణ త లో ప్రధమ స్థానం లో నిలవడం హర్షనీయం. జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్, విద్యాశాఖ అధికారి సిద్దర్థ రెడ్డి ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకరా టి.ఎస్ పాఠశాలలు లేని గిరిజన గ్రామాల్లో కంటైనర్ పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు విద్యను అందించారని అన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా ప్రజలకు ఎనలేని సేవలుఅందించినట్లు నర్సింహా మూర్తి కొనియాడారు.జిల్లా ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ విజయాన్ని ఆనందంగా స్వాగతిస్తూ, ములుగు జిల్లాకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు. పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన జిల్లాల విద్యా వ్యవస్థ పట్టిష్టతకి మంత్రి సీతక్క చొరవతో గత కలెక్టర్ దివాకర టిఎస్ లాగా నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు అదే స్ఫూర్తి కొనసాగిస్తే పది ఫలితాలలో ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటికీ మొదటి స్థానంలో నిలుస్తుందని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ**

గోవిందరావుపేట ప్రభాతవార్త



మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు మండలంలోని పసర, చల్వాయి, గోవిందరావుపేట, గాంధీనగర్, దుంపెల్లిగూడెం, కర్లపల్లి,ముత్తాపూర్ గ్రామాల్లోని అనారోగ్యంతో బాధపడుతూ, శస్త్ర చికిత్స చేయించుకున్న లబ్ధిదారులకు మెడికల్ ఖర్చుల నిమిత్తం గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు వైద్యం మరియు మెడికల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయం నిధి పని చేస్తుంది అని, ఆరోగ్య శ్రీ లాంటి పథకాలతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందజేస్తుంది అని, ముఖ్యమంత్రి సహాయ నిధి కూడా మెడికల్ ఖర్చులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం నిజంగా హర్షణీయం అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, పేద ప్రజల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో మొత్తం 21 మంది లబ్ధిదారులకు 7 లక్షల 45 వేల ఐదు వందల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, చల్వాయి సర్పంచ్ మేకల రాధ సుదర్శన్, పసర సర్పంచ్ భూక్యా సుమలత, ఉపసర్పంచ్ సప్పిడి సంజన సతీష్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి శ్రీ అనిల్ యాదవ్, చల్వాయి గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, గోవిందరావుపేట గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర రావు, పసర గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, గణపాక సుధాకర్, బోనగాని సారయ్య, చాపల ఉమాదేవి, దేపాక కృష్ణ, బూర నరేందర్, మందాడి ఉత్తరయ్య, తుమ్మల శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి ఫలితాల్లో మెరిట్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**మండలంలో మెరిట్ హైస్కూల్ మొదటి స్థానం**

**విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ పోరిక కిరణ్ కుమార్**

గోవిందరావుపేట ప్రభాతవార్త





పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గోవిందరావుపేట మండల కేంద్రంలో ఉన్న మెరిట్ హై స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని, మండలంలో పది ఫలితాలలో మొదటి స్థానంగా, ప్రభంజనం సృష్టించారని మెరిట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో మెరిట్ స్కూల్ లో 27మందిలో22 విద్యార్థిని విద్యార్థులకు 500కుపైగా మార్కులు సాధించడంతో 100!! ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ పోరిక కిరణ్ కుమార్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు గుగ్గిళ్ళ అఖిల్ (570) రెండవ స్థానంలో బాదినేని హారిణి (562) అలాగే మూడో స్థానంలో పాద్య రుషి(558) మార్కులతో మండలంలో మొదటి స్థానం నిలిచిందని,పాఠశాల ప్రిన్సిపల్ గౌతమి కిరణ్ తెలిపారు.విద్యార్థిని,విద్యార్థుల ఫలితాలకై మెరిట్ హై స్కూల్ కరెస్పాండెంట్ పోరిక కిరణ్ కుమార్ ఎంతగానో శ్రమించి, 100!! ఫలితాలకై రాత్రి, పగలనక కృషి చేసిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 100!! అత్యుత్తమ ఫలితాలు మన పాఠశాల నుండి సాధించినందుకుగాను విద్యార్థులను అభినందిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసినటువంటి ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని పి సునీత, ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ, ఈ మహేందర్, జి సుధీర్ బాబు, ఎండి తస్లీమా తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పది ఫలితాల్లో ములుగు జిల్లా అగ్రస్థానం

**మంత్రి సీతక్క హర్షం**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 29:

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులు, మార్గనిర్దేశం చేసిన గురువులు, జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులకు అభినందనలు తెలిపారు.జిల్లాలో 99.30 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. సమన్వయంతో చేసిన కృషికే ఇది నిదర్శనమన్నారు. పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన అప్పటి జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ సేవలను ప్రశంసించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఉత్తీర్ణత 95.15 శాతంగా నమోదైందని తెలిపారు. బాలికలు 96.26 శాతం, బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. 5731 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించడం విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని సూచిస్తోందన్నారు.సంక్షేమ పాఠశాలల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదవడం ప్రభుత్వ పథకాల ఫలితమని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రభుత్వం విద్యా అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు.

## పదో ఫలితాల్లో ములుగు జిల్లా నెం.I

**జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 29:



పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడం ఆనందకరమని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బందిని అభినందించారు.జిల్లాలో 3287 మంది పరీక్షలకు హాజరుకాగా, 3264 మంది ఉత్తీర్ణత సాధించి 99.30 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఏటూరునాగారం మండలం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థిని కె. కృష్ణ 589 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయి ఫలితాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

## పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు నేరం

**ములుగు జిల్లా పోలీసులు.**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 29:

పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, హింస, లింగ వివక్ష చట్టరీత్యా నేరమని ములుగు జిల్లా పోలీసులు తెలిపారు. మహిళల పట్ల గౌరవంతో వ్యవహరించాలని సూచించారు."ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా భరోసా కేంద్రం ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆరు రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో మూడవ రోజు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మండల విద్యాశాఖ కార్యాలయం, రామన్న గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపులు, హింస, లింగ వివక్ష అంశాలపై భరోసా సిబ్బంది వివరించారు. మహిళల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారని తెలిపారు.



# పదవ తరగతి ఫలితాల్లో వాజేడు విద్యార్థుల ప్రతిభ

**127 మంది పరీక్ష రాయగా 127 మంది ఉత్తీర్ణత**

**500 పైగా మార్కులు సాధించిన 58 మంది విద్యార్థులు**

**మండల టాపర్ గా మంద రిషిత్**

ప్రభాతవార్త వాజేడు





పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వాజేడు మండల విద్యార్థు లు ప్రతిభ ను కనబరిచారు. బుధవా రం విడుదలైన పదవ తరగతి ఫలితాలల్లో మండల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. వాజేడు మండలంలో మొత్తం 128 విద్యార్థులలో 127 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 127 మంది ఉత్తీర్ణులై 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని వాజేడుజిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి మంద రిషిత్ అత్యధికంగా 547 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు. పెద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మోడం వైష్ణవి 544 మార్కులతో రెండవ స్థానంలో నిలవగా వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కేశబోయిన అంజలి 542 మార్కులతో మూడవ స్థానంలో నిలిచి ప్రతిభను కనబరిచారు. వాజేడు మండలంలో పదవ తరగతి పరీక్ష రాసిన 127 మంది విద్యార్థులలో 58 మంది విద్యార్థులకు 500పై మార్కులు రావడం గమనార్హం.మొదటి మూడు స్థానాల వచ్చిన విద్యార్థిని విద్యార్థులనువ్వు వాజేడు మండల విద్యాశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు అభినందించారు.

## నూతన కలెక్టరు కలిసిన రామప్ప ఈవో అర్చకులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయ కార్యనిర్వాహణాధి కారి ఇమ్మడి భాస్కర్ నూతన కలెక్టర్ బోర్కడె హేమంత్ సహదేవరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇవో కలెక్టర్ ను శాలువాతో సన్మానించగా అర్చకులు ఉమాశంకర్ వేదమంత్రా చరణలతో ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదాలను, అందజేశారు. వారి వెంట జూనియర్ అసిస్టెంట్ అవినాష్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ఏటూరు నాగారం ఏప్రిల్ 29:

మండల కేంద్రం లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అనూజ్ పాండే ఆధ్వర్యంలో సాయినాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమా లు అర్చనలు , అభిషేకములు నిర్వహించారు. అనంతరం భక్తులు సాయినాథుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఈ సందర్భంగా మాజీ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కా రావు అలియాస్ దామోదర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ తరఫున దామోదర్ కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో భాగస్వాములై భక్తులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, కార్యదర్శి బచ్చు సతీష్ ,సహాయ కార్యదర్శి గంజి రమేష్, వెంకట్రావు, స్థానిక సర్పంచ్ కా కులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కునూరు అశోక్ గౌడ్ , మడుగూరి నాగేశ్వరరావు , వెలగందుల మాధవ్ ఆలయ కమిటీ సభ్యులు సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని క్రిష్ణలువురి అభినందనలు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 29:



పదవ తరగతి ఫలితాల్లో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని కోరం కున్నత్ క్రిష్ణ 589 మార్కులు సాధించి ములుగు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి అద్భుత ఫలితం సాధించి మొదటి స్థానంలో విజయకేతనం ఎగురవేయడంతో క్రిష్ణ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పలువురు గ్రామస్తులు క్రిష్ణ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లయ్య మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో ములుగు జిల్లా మొదటి స్థానం రావడం అందులో ఏటూర్ నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని క్రిష్ణ, జిల్లా టాపర్ గ నిలవడం చాలా సంతోషమని తెలిపారు . ఏటూర్ నాగారం మండలంలో మొత్తం 440 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఫెయిల్ అయినారని, మిగతా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి 133 మంది విద్యార్థులు, జడ్.పి.హెచ్.ఎస్ రామన్నగూడెం35, కేజీబీవీ32, ఏ హెచ్ ఎస్ బాలురు చిన్న బోయినపల్లి48, ఏ హెచ్ ఎస్ బాలికలు ఆకుల వారి ఘనపురం62, ఏ హెచ్ ఎస్ బాలురు ఆకులవారి గణపురం23, టి డబ్ల్యూ ఆర్ ఎస్ స్పోర్ట్స్ బాలురు31, సీఎస్ఐ మిషన్ పాఠశాల10, జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ బాలురు66 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

## పదిలో మాస్ట్రో స్కూల్ పార్వతి జగిత్యాల జిల్లాలో మూడవ ర్యాంక్

కథలాపూర్ ప్రభాతవార్త,

బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో, కథలాపూర్ మాస్ట్రో పాఠశాల విద్యార్థి ఏలేటి పార్వతి జగిత్యాల జిల్లా స్థాయి లో 587 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచింది, ఈ సందర్భంగా మాస్ట్రో పాఠశాలల చైర్మన్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ పదవ తరగతిలో 74 మంది విద్యార్థులు ఉండగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన పార్వతీతోపాటు పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించారు సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో 99.50శాతం ఉత్తీర్ణత

మేడిపల్లి :: ప్రభాత వార్త

మండలంలోని పది జిల్లాపరిషత్ హైస్కూల్స్ రెండు ప్రైవేట్ స్కూల్స్ శ్రీ కృషవేణి, ఎస్టీ పాల్స్ సన్ రైస్ నుండి ఈ విద్యా సంవత్సరం లోమొత్తం 307 మంది విద్యార్థులు బాలికలు 203,బాలురు 194పరీక్షలు రాయగా 99.50శాతం ఉత్తి ర్ణత సాధించినట్లు ఎం ఈ ఓ ఆకుల లక్ష్మినర్సయ్య తెలిపారు.కేజీబీవీ విద్యార్థిని జి. గ్రీష్మ 568/600 సాధించి మండల టాపర్ గా నిలిచింది. టీజీడబ్ల్యూఆర్ఈఎస్ విద్యార్థి మంతెన. వర్షిత్ ద్వితీయ స్థానంలో,ఎం. శివశరణ్య 561/600,s ట్లకుంట, 561/600 బలగం వర్షిణి దమ్మన్నపేట,బుర్రి జ్యోష్న ఎస్టీ పాల్స్ సన్ రైస్ లు తృతీ య స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

## పది ఫలితాల్లో 97శాతం ఉత్తీర్ణత

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కోరుట్ల మండల, పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలల్లోని 18 వివిధ యాజమాన్యాల పాఠశాలల నుంచి 770 మంది విద్యార్థులు హాజరుకాగా 746 మంది విద్యార్థులు మండలంలో 97శాతం ఉత్తీర్ణత సాధించారని కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేషం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని దిగువ పేర్కొన్న12 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణ సాధించాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసుఫ్ నగర్, ఐలాపూర్, పైడిమడుగు, జోగన్ పల్లి, చిన్న మెట్పల్లి, నాగులపేట, వెంకటాపూర్, మోహన్ రావు పేట, కేజీబీవీ కల్లూరు, తెలంగాణ మోడల్ స్కూల్ కల్లూరు, మైనార్టీ స్కూల్ మరియు సోషల్ వెల్ఫేర్ బాయ్స్ కోరుట్ల. ఇందులో మండలంలో 580 మార్కులతో మోడల్ స్కూల్ కల్లూర్ విద్యార్థిని కుమారి అల్లే జాహ్నవి ప్రథమ స్థానం, 578 మార్కులతో ద్వితీయ స్థానం ముమ్మాడి సాయి చరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోహన్ రావు పేట సాధించారు. వీరిని జిల్లా విద్యాది కారి శ్రీ కే రాము అభినందించారు మరియు 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.

# ఏటూరునాగారం వార్త

## గైడ్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం అయిన రామప్ప దేవాలయంలో పనిచేసే గైడ్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం కుటుంబ సమేతంగా రామప్ప దేవాలయం ను దర్శించుకున్నారు. దేవాలయం పూజారులు హరీష్ శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదములు అందించారు. దేవాలయం కార్య నిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్, స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు. టూరిజం గైడ్ విజయకుమార్ దేవాలయ చరిత్ర శిల్పకళా వైభవం గురించి వివరించారు. ఈ సందర్భంగా గైడ్ లు విజయ్, వెంకటేష్ తమ సమస్యలను ఏకరువు పెట్టారు. అరకోర జీతాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, అరుణ్ దేవదాయ, పురావస్తు, రెవిన్యూ, టూరిజం, శాఖల సిబ్బంది ఉన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల వంద ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 281 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 281 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రభాకర్ వెల్లడించారు. అందులో 159 మంది అబ్బాయిలు కాగా 122 మంది అమ్మాయిలు ఉన్నట్లు తెలిపారు. వెంకటాపూర్ పాఠశాల విద్యార్థిని జరుపుల అంజలి 600కు గాను 560 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచినట్లు పేర్కొన్నారు. కాగా 100శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఉపాధ్యాయులందరికీ మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## మల్లంపల్లి మండలంలో బిజెపి మండల స్థాయి సమావేశం

మల్లంపల్లి, ప్రభాతవార్త:

ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇన్‌ఛార్జి శ్జినుకల కృష్ణాకర్ మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన అన్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు మరియు 420 హామీలు పేరుతో ప్రజలను మోసగించిందని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఆ పార్టీ పాలన కొనసాగుతోందని ఆరోపించారు.మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి పక్షాలు వ్యతిరేకించడం వారి మహిళల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. బీజేవైఎం జనరల్ సెక్రటరీ కత్తి హరీష్ గౌడ్, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు రాయకంటి పరమేష్, సీనియర్ నాయకులు దొంతి రెడ్డి రవిరెడ్డి, బండి బాబు, గొట్టిముక్కల శ్రీనివాస్ శర్మ, ఎండిగ రాజు, కొండా యుగేందర్, గొట్టిముక్కుల నరేష్ శర్మ, మాలోతు యాకుబ్, విజ్ఞాన్ తదితర పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

## ఏఐటీయూసీ

## జిల్లా అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్




**వర్ధన్నపేట/ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, కార్మికులు ప్రాణత్యాగాలతో సాధించుకున్న హక్కులను కాలరాస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ మండిపడ్డారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏఐటీయూసీ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో 141వ మేడే ఉత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునీశ్వర్ మాట్లాడుతూ 1886 మే 1న చికాగో నగరంలోని హే మార్కెట్‌లో పని గంటల తగ్గింపు కోసం సాగిన పోరాటం, పోలీసుల కాల్పుల్లో కార్మికుల మరణం, తదనంతర ఉరిశిక్షలు ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పనిదినం సాధించడానికి పునాది వేశాయని, ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానంలో కార్పొరేట్లకు మేలు చేసే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమని ఈ కొత్త చట్టాల వల్ల యూనియన్ పెట్టుకునే హక్కు పోతుందని, పని గంటలు పెంచే అధికారం యజమానులకు దక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ లక్షలాది మంది కార్మికుల జీవితాలను రోడ్డున పడేస్తున్నారని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో పబ్లిక్ సెక్టార్‌ను కాపాడుకోవడానికి, లేబర్ కోడ్‌లను రద్దు చేయించుకోవడానికి కార్మిక వర్గమంతా విభేదాలు వీడి ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. 141వ మేడే స్ఫూర్తితో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఏఐటీయూసీ నాయకులు, హమాలీ యూనియన్ నాయకుడు మంద భాస్కర్, చీకటి సమ్మయ్య, బొమ్మెర ఉప్పలయ్య, అబర్ల భిక్షపతి, బొంతల శ్రీకాంత్, వేల్పుల కుమారస్వామి, మైదం సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ నుండి ధర్మారపు సాంబమూర్తి బహిష్కరణ

## సిహెచ్ రంగయ్య సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి

**వరంగల్ సిటి ఏప్రిల్29 ప్రభాతవార్త**



సిపిఎం పార్టీ నుండి ధర్మారపు సాంబమూర్తిని బహిష్కరించినట్లు సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాంబమూర్తి లక్షీ ్మపురం గుడిసెలకు బాధ్యుడిగా ఉంటూ జనం దగ్గర డబ్బులు వసూలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని వెల్లడించారు. పేదల గుడిసెలను పీకి వేస్తూ గుడిసెలలో దౌర్జన్యం చేస్తున్న వీషయంపై సిపిఎం పార్టీ పదేపదే మందలించినా తన తప్పులను సరిదిద్దుకోకుండా ఒంటెద్దు పోకడగా వ్యవహరిస్తున్నందున సిపిఎం పార్టీ నుండి అతనిని బహిష్కరించినట్లు సిహెచ్ రంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా మితిమీరిన సాంబమూర్తి ఆగడాలపై, పేదల గుడిసెలను పికేసి ఇతరులకు అమ్ముకుంటున్న ధర్మపురి సాంబమూర్తి దౌర్జన్యాలను అరికట్టాలని లక్షీ ్మపురం గుడిసె భాదితులు, ఏరియా నాయకులు అన్నారు. సిపిఎం పార్టీ 2022లో తిమ్మాపూర్ శివారులో బెస్తం చెరువు సెంటర్ వద్ద లక్షీ ్మపురం పేరుతో గుడిసెలు వేసుకున్న కొందరు అమాయక పేద ప్రజలు సాంబమూర్తి దౌర్జన్యాలకు బలైయ్యారని పేర్కొన్నారు. అతని అన్యాయాలను ప్రశ్నిస్తే శాఖ సభ్యుల తో కొట్టించి బలవంతంగా వారి గుడిసెలు పీకేసి బయటికి పంపించిన ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. అతని వసూళ్ల పర్వం, దౌర్జన్యాలను బుధవారం విలేకరుల ముందు బాధితులు గోడును వినిపించారు. త్వరలో అతని ఆగడాలపై ఉన్నత అధికారుల ను గుడిసె వాసులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జ్యోతి, వెంకటలక్షి ్మ, సమీనా, బాబర్, నాగేందర్, కిరణ్ తబిత, ఆరోగ్యం, గణేష్, చరణ్, శోభ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారుల పరిశీలన

**బయ్యారం, ఏప్రిల్29, ప్రభాతవార్త:**



బయ్యారం మండల మేజర్ గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా మంచినీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ గుగులోతు శాంతి కిషన్‌నాయక్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ భగీరథ ఎక్కడో ఒకచోట పైప్‌లైన్ రిపేర్లు రావడంతో వేసవిలో స్థానిక ప్రజలకు నీటి ఎద్దడి వస్తున్నట్లు అధికారులు గమనించి మంచినీటి బావుల ద్వారా నీటిని సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తక్షణమే గ్రామపంచాయతీలో నీటి ఎద్దడిని నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను సర్పంచ్ కోరారు. డిఈ శ్రీనివాస్, ఏఈ కావ్య, సెక్రటరీ రాంబాబు, మాజీ ఎంపిపి కిషన్‌నాయక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మరిపెడ పోలీస్ అధికారులను కలసిన కాంగ్రెస్ నాయకులు

**మరిపెడ, ఏప్రిల్29, ప్రభాతవార్త:**



మరిపెడ నూతన సీఐగా పవన్‌కుమార్, ఎస్సైగా గండ్రాతి సతీష్‌లు ఇటీవల బాధ్యలు చేపట్టగా బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట నర్సింహారెడ్డి, ఉపేందర్, బిక్షపతి ఉన్నారు.

# వాగ్దేవిలో విద్యార్థుల సమ్మేళనం

**వరంగల్ సిటి ఏప్రిల్29 ప్రభాతవార్త**




వరంగల్ జిల్లా బొల్లికుంటలోని వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మేనేజ్‌మెంట్ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించా రు. ఈ కార్యక్రమం ఉదయం ప్రారంభోత్సవం, సాయంత్రం వాలెడిక్టరీ కార్యక్రమాలతో కొనసాగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డా. ఎంజి. రామ్‌చందర్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ సి హెచ్ ఆర్వో, ఆరిశెట్టి టెక్నాలజీస్ ప్రై వేట్ లిమిటెడ్ హైదరాబాద్ హాజరై విద్యార్థులను ఉద్దేశిం చి ప్రసంగించారు. అలాగే అడ్వైజర్ ప్లేస్మెంట్ డా. ఎస్ఎస్ వి.ఎన్. శర్మ, వీమ్స్ డైరెక్టర్, ప్రొఫెసర్ పి. ఇంద్రసేన రెడ్డి కార్యక్రమంలో హాజరై విద్యార్థులు పరిశ్రమ అవస రాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు ప్రాయోగిక అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సాయంత్రం నిర్వహించిన వాలెడిక్టరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వి. రామచంద్రం (రిజిస్ట్రార్, కాకతీయ విశ్వవిద్యాలయం) హాజరై విద్యార్థులకు కెరీర్‌లో ముందుకు సాగేందుకు మార్గదర్శకతను వివరించారు. విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ పి. వరలక్షి ్మ (డీన్, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) పాల్గొని, మేనేజ్‌మెంట్ విద్యలో విజయాన్ని సాధించాలంటే కఠిన శ్రమతో పాటు స్మార్ట్ వర్క్ కూడా అత్యంత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హెడ్, ఎంబీఏ డిపార్ట్మెంట్ డా. వై. భాస్కర్ రావు మాట్లాడుతూ ఇలాంటి రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానం, అనుభవాన్ని అం దించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వ్యాపార దృక్పథం సృజనాత్మకతను పెంపొందించే లక్ష ్యంతో నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి వచ్చిన మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వహించిన మేనేజ్‌మెంట్ పోటీలు, సాం స్కృతిక కార్యక్రమాలు విద్యా ర్థుల ప్రతిభను వెలికితీసేలా చేపట్టారు. కార్యక్రమం ముగింపులో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# వరంగల్ వార్త

# గీసుగొండ మండల టాపర్‌గా రుద్రారపు అనన్య

## 600కు గాను 542 మార్కులు

## ప్రభుత్వ బడే గ్యారంటీ

## సంచలన విజయం

## గీసుగొండలో 92.6శాతం ఫలితాలు



**గీసుగొండ ఏప్రిల్ 29 ప్రభాతవార్త.**

గీసుకొండ మండలంలో ప్రభుత్వ పాఠశాలల నుండి పదవ తరగతి పరీక్షలు వ్రాయుటకు 350 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు కాగా అందులో324 మంది ఉత్తీర్ణత సాధించడమే కాక మండలంలో 3 పాఠశాలలు 100శాతం ఫలితాలతో దూసుకుపోతున్న ప్రభుత్వ పాఠశాలల వైనం. ఈ పదో తరగతి ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. ఈసారి నమోదైన 92.6 శాతం ఘన విజయం కేవలం ఒక సంఖ్య కాదు.. ప్రభుత్వ విద్యపై పెరుగుతున్న నమ్మకానికి స్పష్టమైన నిదర్శనం. మొత్తం మీద ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. ఈ ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు గట్టి సవాల్ విసిరే స్థాయికి చేరుకున్నాయి.

**ప్రతిభలోనూ ముందంజ:** ధర్మారం హై స్కూల్ విద్యార్థిని "రుద్రారపు అనన్య 542 మార్కులతో అగ్రస్థానాన్ని కైవసం" చేసుకోగా, మొగిలిచర్ల పాఠశాల విద్యార్థిని తిప్పని శివాని 535 ద్వితీయ స్థానం, గీసుగొండ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థిని గుండాల వైష్ణవి 528 తృతీయ స్థానం, మచ్చాపూర్ హై స్కూల్ విద్యార్థి వరుణ్ తేజ్ 527 మార్కులతో నాలుగవ స్థానంలో నిలిచారు. ఎలుకుర్తి, మొగిలిచర్ల, గంగదేవిపల్లి ప్రభుత్వ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఈ విజయానికి మరింత వెలుగులు నింపాయి. "ప్రభుత్వ బడిలోనే అన్ని సౌకర్యాలు" – ఎంఈఓ రవీందర్ ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవీందర్... మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం, ఆధునిక డిజిటల్ బోధన వంటి అన్ని సౌకర్యాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలల కోసం అధిక వ్యయం చేయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ బడే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం కలిసి సాధించిన ఈ విజయం ఇప్పుడు గీసు గొండలో ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది –"ప్రతి తల్లిదండ్రి ప్రభుత్వ పాఠశాలను నమ్మితే.. 100శాతం అడ్మిషన్లు సాధ్యమే!" నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలే విశ్వసనీయ వేదికగా మరోసారి నిలిచాయి.

# భూ సంబంధిత ఆందోళనల మధ్య వృద్ధురాలి మృతి

## ఒంటరి జీవితం దురంతం

## గీసుగొండ పోలీసులు కేసు నమోదు

**గీసుగొండ, ఏప్రిల్ 29: ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ఆరెపల్లిలో వృద్ధురాలు అనారోగ్యం, మానసిక ఆందోళనల మధ్య మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది. పోలీసుల వివరాల ప్రకారం, ఆరెపల్లి గ్రామానికి చెందిన కొట్ర రమాదేవి (70) గత ఐదేళ్ల క్రితం భర్తను కోల్పోయి అప్పటి నుంచి ఒంటరిగా నివసిస్తూ వచ్చారు. ఆమెకు ఇద్దరు కుమారులు హన్మకొండలో నివసిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా కుటుంబ సంబంధిత బూమి వివాదం విషయంలో ఆందోళన చెందుతూ వచ్చిన రమాదేవి, మానసికంగా కలత చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు షుగర్, హై బీపీ సమస్యలు కూడా ఉండటంతో ఆరోగ్యం క్షీ ణించింది. ఏప్రిల్ 28న తన నివాసంలోనే రమాదేవి మృతి చెందినట్లు ఆమె కుమారుడు కొట్ర శ్యామ్ సుందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీ ఐ. విశ్వేశ్వర్ తెలిపారు. ఈ ఘటన గ్రామంలో విషాద చర్చనీయాంశంగా మారింది.

# అక్రమాలపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉక్కుపాదం

**డిజిటల్ దిశగా దూసుకెళ్తున్న జనగామ కలెక్టర్ కార్యాలయం**

**వైద్య, విద్యా రంగాలపై ప్రత్యేక దృష్టి**

**పెరుగుతున్న గ్రీవెన్స్ దరఖాస్తులు**

**భూ ఆక్రమణలపై త్వరలో కఠిన చర్యలు**

**పారదర్శక పాలనపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :





జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం డిజిటల్ దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. డిజిటల్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తన పని తీరులో సరికొత్త మార్పులు తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల పిర్యాదుల పరిష్కారం, అధికారులకు జారీ చేసే ఆదేశాలు మొత్తం ను పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తూ కార్యాలయ వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా మార్చుతున్నారు. కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే పాలనపై పట్టు సాధించడం విశేషం. ముఖ్యంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యా రంగం, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో ప్రజలు తమ సమస్యలను పెద్ద ఎత్తున తెలియజేస్తుండటంతో గ్రీవెన్స్ సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఇప్పటి వరకు కాగితాలపై ఆధారపడిన పద్ధతులను పక్కనబెట్టి, ప్రతి పని డిజిటల్ రూపంలోనే జరిగేలా ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తున్నారు. దీని వల్ల ఏ పని అయినా ఆలస్యం లేకుండా క్షణాల్లో పూర్తి కావడం విశేషం. ప్రజలు కూడా కార్యాలయానికి తిరుగులేకుండా, తమ అవసరాలను సులభంగా తీర్చుకునే అవకాశాన్ని పొందుతున్నారు. ఇక అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు సమాచారం. ముఖ్యంగా వైద్యరంగంలో ఉన్న లోపాలు, రోడ్డుపాట్లను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం వరకు ఆర్ఎంపీల కార్యకలాపాలపై కూడా ప్రత్యేక నజరు పెట్టినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగుతూ ప్రైవేట్ క్లినిక్‌లను నిర్వహిస్తున్న వైద్యులపై కూడా కఠినంగా నజర్ పెట్టినట్లు తెలుస్తోంది. ఎక్కడైనా ప్రభుత్వ దవాఖానలకు వచ్చిన రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసే ఘటనలు బయటపడితే వెంటనే తగు చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపొందించారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్ల ద్వారా లింగ నిర్ధారణ వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఒక స్కానింగ్ సెంటర్ అనుమతులను రద్దు చేసిన ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇక భూ ఆక్రమణలపై కూడా తనదైన శైలిలో కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. అక్రమాలకు చెక్ పెట్టడంలో భాగంగా పలు శాఖల సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. కలెక్టర్ ఆదేశాలతో జిల్లా అధికారులందరూ డిజిటల్ విధానాన్ని అనుసరిస్తూ సేవలను అందిస్తున్నారు. ఫైల్ మేనేజ్‌మెంట్ నుంచి ప్రజా సేవల వరకు ప్రతి ప్రక్రియను సాంకేతికతతో అనుసంధానం చేయడం ద్వారా సమర్థవంతమైన పాలనకు నాంది పలికారు. అధికారులతో కలిసి విస్తృత తనిఖీలు - ప్రజలకు అందుబాటులో కలెక్టర్ అధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం ఈ పాలనలో ప్రత్యేకంగా నిలుస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఫీల్డ్‌లో పర్యటిస్తూ, సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్నారు. అదే సమయంలో కార్యాలయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఈ విధానంతో ప్రజల సమస్యలు వేగంగా పరిష్కారమవుతుండగా, పారదర్శక పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది. జనగామ జిల్లా డిజిటల్ మార్గంలో ముందుకు సాగుతూ, ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# జిల్లాలో ఓటరు మ్యాపింగ్ శాతాన్ని పెంచాలి

**డబుల్ మ్యాపింగ్ ప్రక్రియపై జాగ్రత్తగా వ్యవహరించాలి**

**డిప్యూటీ సీఈఓ పద్మావతి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ



:స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఓటరు మ్యాపింగ్ శాతాన్ని మరింతగా పెంచాలని డిప్యూటీ సీఈఓ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ తో కలిసి హైదరాబాదు సీఈఓ కార్యాలయం నుంచి జిల్లాకు విచ్చేసిన డిప్యూటీ సీఈఓ పద్మావతి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్‌మ్యాప్డ్ ఎలక్టోరల్ జాబితా గుర్తింపును సమగ్రంగా నిర్వహించేందుకు పలు ముఖ్య సూచనలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్‌మ్యాప్డ్ ఎలక్టోరల్స్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి (డోర్ టు డోర్ విజిట్) వివరాలను సేకరించాలని, ముఖ్యంగా వలసదారుల (మైగ్రెంట్స్) వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. బీఎల్ఓల ద్వారా ఫారం7 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాల్సిందిగా సూచించారు. డబుల్ మ్యాపింగ్ వంటి సమస్యలను గుర్తించి, పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ మేరకు నిర్దేశిత సమయంలోగా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రతి ఓటరు హక్కు పోకుండా మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండల స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, అన్ని మండలాల తహసీల్దార్లు, తొర్రూరు, సిద్దిపేట, ధర్మసాగర్ తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం సందర్శించిన సంస్థ చైర్మన్

రఘునాథపల్లి. ప్రభాతవార్త



జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు బుధవారం రఘునాథపల్లి శాఖ గ్రంథాలయానికి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునాథపల్లి మండల గ్రంథాలయ శాఖను బుధవారం సందర్శించారు. స్థానికంగా పనిచేస్తున్న శాఖ అధికారులు ధనలక్ష్మి, లింగమూర్తిలకు తగు సూచనలు చేస్తూ శాఖకు పాఠకులను పెంచాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని తెలియజేశారు. గ్రంథాలయ అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ గతంలో కంటే పాఠకులు పెరిగారని, అలాగే వారికి కావాల్సిన సదుపాయాలను సమకూర్చామని, పుస్తకాలను అందుబాటులో ఉంచామని తెలియజేశారు.

## ఎంఎల్ఏ చిత్రపటానికి క్షీరాభిషేకం

కొడకండ్ల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

కొడకండ్లను విద్యారంగంలో ముందు ఉంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎంఎల్ఏ యశ్వస్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి కృషితో కొడకండ్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ , ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి, ఎంఎల్ఏ యశ్వస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి చిత్ర పటాలకు స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో కలిసి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాల రీతిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందనున్నాయన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, వివిద గ్రామాల సర్పంచ్ లు, మార్కెట్ డైరెక్టర్లు, వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## జనవాసుల మధ్య హైటేషన్ విద్యుత్ నిర్మాణం నిలిపివేయాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో కాశీనగర్ నుండి బచ్చన్నపేట 33/11 కే వీ. సబ్ స్టేషన్ వరకు వేస్తున్న 33 కే వీ సోలార్ హై టెన్షన్ విద్యుత్ లైన్‌ను తక్షణమే నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ హైటెన్షన్ లైన్‌ను ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా జనవాసుల గృహాలకు, గ్రామంలోని 3 పాఠశాలలకు అతి దగ్గరగా వేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల చిన్న పిల్లలు, విద్యార్థులకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మా గ్రామంలో ఇప్పటికే ఉన్న 11 కేవీ లైన్, నాలుగు ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి. ఇప్పుడు దానిపైనే 33 కేవీ లైన్ వేస్తున్నారు. ఇది ఊరిలో ఉన్న వందలాది కుటుంబాలకు, పిల్లలకు తీవ్ర ముప్పు అని గ్రామస్తుడు నల్లగోని బాబు గ్రామస్తులు తెలిపారు. జనావాసాల గుండా కాకుండా, ఊరి బయట నుండి ప్రత్యామ్నాయ మార్గంలో లైన్ వేయాలని కోరుతూ జనగామ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశామని చెప్పారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

కొడకండ్ల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

కోదకండ్ల మండలంలోని పెట్రోల్ బంక్ లను స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో వెంకన్న బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలకేంద్రంలోని సాయిరాం ఫిల్లింగ్ స్టేషన్, ఎఫ్ఎస్సీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంక్, మొండ్రాయిలోని సోమేశ్వర పెట్రోల్ బంక్ తనిఖీ చేసి వాహనదారులను అడిగి వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించినా , పుకార్లు సృష్టించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్టాక్, సేల్స్ తదితర రిజిస్టర్ లను ఆయన తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంఆర్వో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అనిల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి త్రికోణ పోటీ

**ఎవరి ఆశీస్సులు ఎవరికో..**

**!ఎవరి పంతం నెగ్గెనో చూడాలి..!**

బచ్చన్నపేట, ఏప్రిల్29 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం స్థానిక నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈసారి అధ్యక్ష పదవికి ముగ్గురు ముఖ్య నాయకులు పోటీలో నిలవడంతో పార్టీ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఎవరి వెనుక ఏ సీనియర్ నాయకుడు ఉన్నాడు..? ఎవరికీ జిల్లా నాయకత్వం మద్దతు లభిస్తుంది..? అన్న అంశాలు హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష నియామకాలపై భారీ ఆసక్తి కనిపిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. మొదటి అభ్యర్థి గతంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న నాయకుడిగా పేరుపొందగా, రెండో అభ్యర్థి యువ నాయకత్వాన్ని ముందుకు తెస్తానని ప్రచారం చేసుకుంటున్నారు. మూడో అభ్యర్థి మాత్రం సీనియర్ నాయకుల ఆశీస్సులతో బరిలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో స్థానికంగా మూడు వర్గాలుగా పార్టీ శ్రేణులు విడిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. అధ్యక్ష పదవి ఎవరికొచ్చినా, పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయగల నాయకుడినే ఎంపిక చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు. పై స్థాయి నాయకత్వం కూడా సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల నిబద్ధత, స్థానిక బలం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఆశావహులు జిల్లా నాయకులను, రాష్ట్ర నేతలను సంప్రదిస్తూ తమవంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎవరి పంతం నెగ్గుతుందో, ఎవరి ఆశీస్సులు ఫలిస్తాయో చూడాల్సి ఉంది. మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం త్రికోణ పోటీ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం



**నల్లబెల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదామని సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో మేడే 141వ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1895లో ఫ్రాన్స్ లో జనరల్ కాన్ఫిడరేషన్ ఆఫ్ లేబర్ సంస్థ ప్రారంభమై 1905లో ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ ఏర్పడి అమెరికన్ ఆఫ్ లేబర్ కార్మిక సంఘాలుగా ఏకమయ్యాయన్నారు. 1945లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఏర్పడిందన్నారు. 1949లో మెటల్ వర్కర్స్ అంతర్జాతీయ కార్మిక సంఘం ఏర్పడి ఐఎల్ ఓ 1950లో ఏర్పడింది అమెరికాలోని చికాగో నగరం నడిబొడ్డులో గల హే మార్కెట్లో 1886 మే 1 కార్మిక హార్వెస్టర్ అనే సంస్థలో పని గంటల తగ్గింపు, వేతనాల కోసం సమ్మె జరగగా ఆ సమ్మె చేస్తున్న కార్మికుల సభపై పై పోలీసులు కాల్పులు జరిపి 10 మందిని చంపారన్నారు. ఈ పోరాటంలో అనేకమంది కార్మికులు చేసిన ప్రాణత్యాగాలతో ఎనిమిది గంటల పని దినాన్ని వారాంతపు సెలవు దినాన్ని వేతన సవరణలను ఇతర రక్షణలను సాధించుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు మనదేశంలో అంతర్జాతీయ కార్పొరేట్లతో సామ్రాజ్యవాదులతో కుమ్మక్కైన బిజెపి ప్రభుత్వం ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను హరించి వేస్తూ ఈ దేశ పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు మేలు చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ లేబర్ కోడ్ లు యూనియన్ పెట్టుకునే హక్కును 8 గంటల పనిని రద్దు చేస్తూ, పని గంటలు పెంచుతూ సంస్థను లేఅవుట్ చేసే అధికారాన్ని కూడా యజమాన్యాలకు అప్పజెప్పే విధంగా ఈ కార్మిక వ్యతిరేక చట్టాలు తేవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పబ్లిక్ సెక్టార్ మొత్తం ప్రైవేటుపరం చేసి అనేక సంస్థల్లో పని చేసే లక్షలాదిమంది కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారీ కార్పొరేట్ వర్గాల దయాదాక్షిన్యానికి వదిలేసే చట్టాలే ఈ లేబర్ కోడులు అని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రానున్న రోజుల్లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఐక్యమై ఉద్యమించవలసిన తక్షణ అవసరం కార్మిక వర్గం పైననే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి రవి, లోనె లింగయ్య, మోహన్ సింగ్, యశోద సునిత చింత కరుణ తదితరులు పాల్గొన్నారు.




## పంట మార్పిడి విధానంతో అధిక దిగుబడి



**నల్లబెల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

పంట మార్పిడి పాటించడం ద్వారా అధిక దిగుబడి చేకూరుతుందని జిల్లా వ్యవసాయాధికారి అనురాధ అన్నారు. బుధవారం మండలంలోని కన్నారావుపేట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో కేవలం 100 కిలోలు యూరియా 50 కిలోల డిఏపి మరియు 25 కిలోల పొటాష్ వాడుకోవాలని సూచించారు. తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలి అంటే ఎరువులు, గడ్డి మందులు, పురుగుమందులు, తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా నేల నీరు వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు పురుగుమందులు, తెగులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదును తీసుకోవాలని తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిలువలను కాపాడాలని తద్వారా రాబోయే తరాలకు మంచి నీటి వనరులను మంచి చెరువులను మంచి నీటి సదుపాయాన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పంట మార్పిడి అవసరం గురించి తెలియజేశారు.

# పది ఫలితాల్లో సిద్దార్ధ విద్యార్థుల ప్రభంజనం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయం మరోసారి మార్కుల ప్రభంజనం సృష్టించింది. బుధవారం విడుదలైన ఫలితాల్లో విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ కంది గోపాల్‌రెడ్డి తెలిపారు. ఇందులో నాంపెల్లి అక్షయ 570/600 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే ముద్దునూరు మానస 561, అక్కినపల్లి అనీష్ 546, మేడి సహస్రగౌడ్ 544, భూక్య చిరంజీవి 541 సాధించడంజరిగిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల డైరెక్టర్ వీరమల్ల మాధవరెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డి, ఏవో మోతె ఇంద్రసేనారెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

**-ఉత్తమ ఫలితాలు సాధించిన సాంఘీక సంక్షేమ గురుకుల విద్యార్థులు....**





దుగ్గొండి

కాగా చెన్నారావుపేటలో కొనసాగుతున్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినీలు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జీ.జయలక్ష్మి తెలిపారు. విడుదలైన ఫలితాల్లో జీ.కావ్య560/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే పీ.ఐశ్వర్య 543, ఆర్.రుచిక 538, ఎం.ప్రణవి 537, ఎన్.అర్చన 536, ఎం.కీర్తన 525 మార్కులు సాధించడం జరిగిందన్నారు. రికార్డు స్థాయిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశాడు. ఇదే ఉత్సాహంతో విద్యార్థులు మరింత పట్టుదలతో జిల్లా రాష్ట్ర స్థాయిలో సత్తాచాటుతారనే నమ్మకం తమకుందన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

**అమీనాబాద్ మోడల్ పాఠశాలలో...**





అమీనాబాద్

మోడల్ స్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో 500 కు పైగా మార్కులు సాధించి మండలంలో హవా కొనసాగించారు. ఈ ఫలితాల్లో కొమ్మ కృత్తిక 527/600 కూస శ్రీ వర్షిత 521/600 మల్లం అఖిల 509/600 మూడు సిద్ధార్థ నాయక్ 508/600 మార్కులు సాధించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ చిట్టే జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో పాసై పై తరవాతులకు వెళ్లడానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ప్రత్యేక అవసరాలు ఉన్న బాలికలకు భవిత కేంద్రాలు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ప్రత్యేక అవసరాలు ఉన్న బాలికల కోసం భవిత కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని సమ్మిళిత విద్యా జిల్లా కోఆర్డినేటర్ డా.కే.శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం నుండి ఎంఆర్‌సి కార్యాలయం వరకు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ విద్య అందిరికి హక్కు అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను ఈ కేంద్రాలలో చేర్పించాలన్నారు. వారికి సమాన అవకాశాలు ఈ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని వారికి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పాపమ్మ, ఐఇఆర్‌పి చిన్నపాక రాము ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, అశోక్, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలు అశోక్, స్వప్న, యాదగిరి, సంపత్, స్వామి, బాలు, శిల్ప, పాల్గొన్నారు.

## పిల్లలు వాడే చరవాణిపై అప్రమత్తంగా ఉండాలి




**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ఆధునిక పరిజ్ఞానం కోసం రూపొందించిన సెల్‌ఫోన్‌లు సైబర్ క్రైమ్‌లకు దారి తీస్తున్నాయని పిల్లలు వాడే విధానంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరామానంద్ అన్నారు. బుధవారం ఐడీసీఎస్ ఆధ్వర్యంలో మెప్మా, పోలీసు శాఖ సమన్వయంతో నర్సంపేట మున్సిపల్ పరిధిలోని మెప్మా కార్యాలయంలో సీడీపీవో మధురిమ అధ్యక్షతన సైబర్ క్రైమ్, బాలల రక్షణ, మారకద్రవ్యాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ హాజరై మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు వీటిపై ఎప్పటికప్పుడు అవగాహనతో ఉండి అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ప్రవర్తన పట్ల ఎలాంటి మార్పు కనిపించినా వెంటనే స్పందించి పిల్లలకి అవగాహన కల్పించాలని తెలిపారు. షీ టీం, సైబర్ క్రైమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌భాస్కర్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ డా. శ్రావణ్, కౌన్సిలర్స్ శ్రీ రామోజు రోజా రాణి, పొన్నాల మనీషా, వేల్పుల శ్రీలత, ।దిదీళీ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, షీ టీం నుండి నాగభవ్య, మెప్మా దిలిళిశి సుమలత, కంప్యూటర్ ఆపరేటర్ సతీష్, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష, ఆర్‌పిలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఘనంగా టిజెఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

నర్సంపేట లో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో పార్టీ ఎనిమిదవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండా పార్టీ కార్యాలయంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జన సమితి 8 ఏళ్లుగా జనం పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ నిలదొక్కుకున్న పార్టీగా ఎదుగుతుందన్నారు. డబ్బే కేంద్రంగా మారిన ప్రస్తుత రాజకీయా పరిస్థితుల్లో కూడా ప్రజల పక్షాన నిలబడినిలబడి వారి సమస్యలపై గొంతు ఎత్తిన పార్టీగా జన సమితి ప్రత్యేకతను చాటుతుందన్నారు. గత ఎనిమిదేళ్లుగా ఆదివాసులు రైతులు నిరుద్యోగులు కార్మికుల ప్రజా సమస్యల పక్షాన నిలబడి వారి సమస్యలను ప్రధాన అజెండాగా తెలంగాణ జన సమితి పార్టీ పేర్కొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావీద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటి రామచంద్ర, మెహబూబా అలీ మహమ్మద్, సందాని, గుంటి సంజీవ, మహమ్మద్ ఆసిఫాక్రం, రాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి




**దుగ్గొండి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి అన్నారు. ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో బుధవారం బడిబాట నిర్వహించారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా చేస్తామన్నారు. పాఠశాలలో ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలలో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ గణపూర్ ప్రభంజనం

గణపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

గణపురం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం లో 10 క్లాస్ కు చెందిన విద్యార్థినిలు సాదు శ్రీజకు 545, కావటి అమ్ములు, 534, మూడు సుష్మిత, 531, మార్కులు వచ్చాయి. 500 పైగా 8 మందికి మార్కులు వచ్చాయి. 100శాతం రిజల్ట్ వచ్చాయని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గుజ్జుల లావణ్య తెలిపారు.

## రేగొండ మండల టాపర్‌గా వాణి విద్యానికేతన్ విద్యార్థిని

### పదిలో మండలంలో 100శాతం ఉత్తీర్ణత

రేగొండ,ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



202526 విద్య సంవత్సరం నకు గాను వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని వంగ పల్లవి 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి మండల మొదటి ర్యాంక్ లో నిలిచారు. రేగొండ ఎంజెపి బాయ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి కె. అరవింద్ 566 మార్కులు సాధించి రెండవ ర్యాంకు పొందగా, అదే పాఠశాలకు చెందిన పి. రాజ్ కుమార్, డి.శివ రుత్విక్ లు 565 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మండల వ్యాప్తంగా ఉన్న 10 పాఠశాలల్లో 221 విద్యార్థులకు గాను 221 విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. 100!! ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలువురు ప్రశంసలు తెలుపుతున్నారు. మండల టాపర్ గా నిలిచిన వంగ పల్లవికి వాణి విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం శాలువతో సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్సార్

గణపురం,ఏప్రిల్,29,ప్రభాతవార్త,



గణపురం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోని విక్రయించా లని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు!! బుధవారం!! గణపురం మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా డి.ఎస్. ఓ,డి ఎం,సివిల్ సప్లై అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా జిల్లా స్థాయి డాన్స్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి 61 వ జన్మదిన వేడుకల సందర్భంగా వచ్చే నెల ఐదవ తేదీన బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లాస్థాయి డాన్స్ పోటీలు గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పొరెడ్డి పూర్ణచందర్ రెడ్డి , నియోజకవర్గ అధ్యక్షులు మాదాసి శ్రీనివాస్ నేతృత్వంలో జరుగుతాయని బుధవారం కార్యక్రమానికి సంబంధించిన డ్యాన్స్ పోటీల పోస్టర్ ఆవిష్కరణను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.. గండ్ర యువసేన నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:



భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు పెద్దకుంటపల్లి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో, మల్లంపల్లి గ్రామం లో బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వారి వెంట బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఇంధన కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

### కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్

మల్హర్ రావు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల పెట్రోల్ బంకులలో బుధవారం కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ పెట్రోల్ బంక్ యజమానులు ఎవరైనా డీజిల్ గాని పెట్రోల్ కాని స్టాక్ ఉంచుకొని స్టాక్ లేదని బోర్డు పెట్టి కృత్రిమ ఇంధనం కొరతను సృష్టిస్తే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి , బంకును సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రస్తుతం మండలంలో ఎలాంటి ఇంధన మరియు గ్యాస్ కొరత లేదని ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురికావాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ప్రజలు అపోహలు నమ్మి తమ అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చెయ్యరాదని సూచించారు.

## పదో తరగతి ఫలితాల్లో జిల్లా టాపర్ గా ఆదర్శ

### రాష్ట్రస్థాయి మార్కులు 590తో సత్తా చాటిన మనోజ్ఞ

కాటారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని అలిపిరెడ్డి మనోజ్ఞ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచింది. 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి భూపాల్ పల్లి జిల్లా టాపర్ గా నిలిచింది. అదేవిధంగా గౌతంకృష్ణ 582, ఆరాధ్య 577, సాయి చరణ్య 576, తనీష్ 576, యాష్మిక 575, చరణ్ 575, స్మిత 574, హర్షవి 573, మాధుర్య 570, 550 మార్కులకు పైగా 15 మంది, 500లకు పైగా మార్కులు 45 మంది, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మనోజ్ఞ సాధించిన ఈ ఘనతతో పాఠశాలపై మరింత బాధ్యత పెరిగిందని పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కష్టపడి ఈ ఫలితాన్ని సాధించినట్లు మనోజ్ఞ తెలిపింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కాటారం కూడలిలో బాణ సంచాలు పేల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు. మనోజ్ఞను జిల్లా విద్యాధికారి రాజేందర్, మండల విద్యాధికారిని శ్రీదేవి, పలువురు అభినందించారు.





జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## టెన్త్ ఫలితాల్లో మండల వ్యాప్తంగా 94.92 శాతం ఉత్తీర్ణత

### మండల టాపర్ గా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని డి శ్రీజ

### ద్వితీయ స్థానంలో కస్తూర్బా గాంధీ విద్యార్థిని కె సంజన నిలిచారు

### ఎంఈఓ కోడెపాక రఘుపతి

చిట్యాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. మండల వ్యాప్తంగా 276 మంది విద్యార్థులు హాజరు కాగా 262 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ కోడెపాక రఘుపతి తెలిపారు. మండల వ్యాప్తంగా 94.92 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. మండల టాపర్ గా సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాల కు చెందిన డి శ్రీజ 550 మార్కులు సాధించి టాపర్గా నిలిచినట్లు పేర్కొన్నారు. అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన కే సంజన 544 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఎంఈఓ కోడెపాక రఘుపతి తెలిపారు. మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థినీలను ఎంఈఓ , సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి, కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## టెన్త్ ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థినీల హవా..!

### వంద శాతం ఉత్తీర్ణత

### మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని డి శ్రీజ

### అభినందించిన ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి

చిట్యాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



టెన్త్ వార్షిక పరీక్షల ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు హవా కొనసాగించారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు మండల టాపర్ ను సైతం కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించారు. పాఠశాల నుండి 77 మంది విద్యార్థినిలు వార్షిక పరీక్షలకు హాజరై 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి తెలిపారు. సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలికల పాఠశాలకు చెందిన శ్రీజ 550/600 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచినట్లు ఎంఈఓ కోడెపాక రఘుపతి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి ని డి శ్రీజ మండల టాపర్ గా నిలవడం అభినందనీయమని ప్రిన్సిపల్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీజను ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి, ఉపాధ్యాయనీల బృందం శ్రీజను అభినందించారు.

## చర్చికి డిజిటల్ అలారం క్లాక్ బహూకరణ

చిట్యాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గల సీఎస్ఐ వర్షిప్ సెంటర్ (చర్చి) కి చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి , అంతయ్య ఆదేశాల మేరకు డిజిటల్ అలారం క్లాక్ ని బహూకరించిన వార్డు సభ్యుడు తౌటం నవీన్. డిజిటల్ అలారం క్లాక్ ని బహుకరించిన నవీన్ ను చర్చి నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. సి ఎస్ ఐ మిషన్ మొగుళ్లపల్లి ఇంచార్జ్ రెజు మాథ్యు తో పాటు చర్చి ఫాదర్ సంగి రమేష్ ,,సంఘం పెద్ద కమలమ్మ, ,సెక్రటరీ సుమలత , క్రైస్తవ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

# బయ్యారంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

బయ్యారం,ఏప్రిల్29,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలో ప్రాథమిక సహకార సంఘ సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమం కింద అమలు చేస్తున్న 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేవికె మల్యాల నుండి డాక్టర్ దిలీప్‌కుమార్, డాక్టర్ సుహాసిని, శాస్త్రవేత్తలు, ఫార్మ్ మేనేజర్ స్వాతి హాజరై రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సంరక్షణ, సమగ్ర పురుగు నివారణ చర్యలు, ఎరువుల సమతుల్య వినియోగం అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా



జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత, జిల్లా ఉద్యానశాఖ అధికారి జినుగు మరియన్న, ఏడిఏ శ్రీనివాస్‌రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ అమృతరెడ్డి పాల్గొని రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకొని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు అందించబడుతున్న సూచనలను వివరించారు. అధికారులు, శాస్త్రవేత్తలు రైతుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి పంటల ఉత్పాదకత పెంపుకు అవసరమైన సూచనలు అందించారు. సమావేశం అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి సరిత బయ్యారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## కోయగూడెం గ్రామస్తుల దాహార్తి తీరుస్తున్న సర్పంచ్

బానోత్ లింగా నాయక్

బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 29.



బయ్యారం మండలం కోయగూడ గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో దాహార్తి పంచాయతీ ప్రజల ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గ్రహించిన సర్పంచ్ బానోత్ లింగా నాయక్, ఉపసర్పంచ్ గొంది రాజబాబు,వార్డు సభ్యులు మీరు,కార్యదర్శి మోనికతో కలిసి మంచి నీటి ట్యాంకర్ ను తెప్పించి పరిశుద్ధమైన నీటిని గ్రామస్తులకు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామపెద్దలు పాలకవర్గాన్ని అభినందించారు.

## ఆక మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ

-వ్యవసాయ అధికారి రాజు

బయ్యారం,ఏప్రిల్29,ప్రభాతవార్త:



బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఆక మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి కే.రాజు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో ఎలాంటి ఆలస్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.2400 మద్దతు ధర రైతులకు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కజొన్న పంట తేమశాతం 14శాతం లోపు ఉండేలా రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తేమ అధికంగా ఉంటే ధర తగ్గే అవకాశం ఉన్నందున నాణ్యతపై శ్రద్ధ వహించాలన్నారు. కేంద్రంలో తూకం, నిల్వ, రవాణా సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని, రైతులకు త్రాగునీరు, నీడ, కుర్చీ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, సతీష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రైవేట్ స్కూళ్లదే ప్రభంజనం

గార్ల,ఏప్రిల్29,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో గార్ల మండలంలోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయం విద్యార్థిని మేఘన 575 మార్కులతో మండలంలో ప్రథమస్థానం సాధించగా, తోకల ప్రతీక 572ద్వితీయస్థానం, శ్రీచరిత్ 566మార్కులతో తృతీయస్థానంలో నిలువగా, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సమత, దివిజ 566మార్కులతో తృతీయస్థానంలో నిలిచారు. నిర్మలా హైస్కూల్ విద్యార్థిని శ్రీ నిత్య 562తో నాల్గవ స్థానంలో నిలిచింది. మండల విద్యాధికారి వీరభద్రరావు తెలిపిన వివరాల ప్రకారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా పాఠశాలతో కలిపి 11ప్రభుత్వ పాఠశాలలకు గాను 188మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా ఒక విద్యార్థిని పరీక్ష తప్పగా అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గార్ల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని వైశాలి 540, కొత్త పోచారం పాఠశాల హర్షిని 540, ఆశ్రమ బాలికల పాఠశాల వైష్ణవి 538, గోపాలపురం పాఠశాల కావ్య 537 మార్కులతో టాపర్లుగా నిలిచారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో దాడులు

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్29,ప్రభాతవార్త:



ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు వరంగల్, మహబూబాబాద్ ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. వారి వివరాల ప్రకారం ఈ నెల 21 నుండి నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మంగళవారం రాత్రి 11గంటలకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ మహబూబాబాద్ సిబ్బంది మండలంలోని ముత్యాలమ్మ గూడెం వద్ద గూడూరు వైపు నుండి మహబూబాబాద్ వచ్చే వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో నెంబర్ ప్లేట్ లేకుండా టాటా నెక్సాన్ వాహనం ఆపకుండా బోడగుట్ట తండా వైపు నుండి బయ్యారం రూట్‌కు వెళ్తుండగా వారిని అధికారులు వెంబడించగా అట్టి వాహనాన్ని ఉప్పలపాడు గ్రామ శివారులో వదిలేసి వెళ్లారని వాహనంలోని 1500కిలోల నల్లబెల్లం, 150కేజీల పటికకు, 10లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టిందని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ నీరజ, ఎస్సైలు అశోక్, మౌనిక, కిరిటి, కానిస్టేబుళ్ల హరీష్, విజయ్, జాన్ పాషా పాల్గొన్నారు.

## పది పరీక్షల ఫలితాల్లో రాష్ట్రంలో ఐదోస్థానంలో నిలిచిన మహబూబాబాద్

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్29,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా ఐదోవ స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ తెలిపారు. బుధవారం డిఈవో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 8152మంది విద్యార్థులకు 8055 మంది విద్యార్థులు ఉత్తీర్ణత ఉత్తీర్ణులైయ్యారని, జిల్లాలో 98.81శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 99ప్రభుత్వ పాఠశాలలకు గాను 70పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించారని, కేజీబీవి 15పాఠశాలలకు 12పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. టిఎస్ఎంఎస్ 8పాఠశాలలకు గాను నాలుగు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మహబూబాబాద్‌కు చెందిన పి.కీర్తన 578, ఈదుల పూసపల్లి పాఠశాల అప్రత బస్సుమ్ 576మార్కులు సాధించారన్నారు. మహబూబాబాద్‌లో ఐదవ స్థానంలో నిలువడం ఆనందకరం అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లాలో విద్యను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని సూచించారు. జూన్ నెల 5 నుండి 12వరకు ఉదయం 9.3గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయని, మే నెల 14వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎసిజిఈ శ్రీరాములు, ఎఫ్ఏఓ శంకర్, సతీష్, శేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పరీక్ష ఫలితాల పట్ల ఆందోళన వద్దు

-ఎస్సై ప్రశాంత్‌బాబు

బయ్యారం,ఏప్రిల్29,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదొవ తరగతి ఫలితాల పట్ల తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఎస్సై ప్రశాంత్‌బాబు అన్నారు. బుధవారం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులకు ఫలితాలు జీవితాంతం ఉండవని, ఇవికేవలం చిన్న పరీక్ష మాత్రమేనని, పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినట్లు భావిస్తే అది జీవితానికి అంతం కాదని నిరుత్సాహపడకుండా సప్లిమెంటరీ పరీక్షల ద్వారా ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ భావాలను తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో పంచుకోవాలన్నారు. ఒంటరిగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని తల్లిదండ్రులు పిల్లలపై పరీక్షల ఫలితాల గురించి ఒత్తిడికి గురిచేయవద్దని, ఫలితాలు ఎలా ఉన్నా పిల్లలను ప్రేమగా ఆదరించాలని, వారి ప్రవర్తనను గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు.

## పదొవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

చిన్నగూడూరు,ఏప్రిల్29,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చిన్నగూడూరు మండల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. మండలంలో మొదటి స్థానంలో చిన్నగూడూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మాచర్ల వైష్ణవి 566/600, రెండవ స్థానంలో కొమ్ము మనోజ్ 558/600, అదేవిధంగా కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థిని బొల్లు అమూల్య 556/600 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మొత్తం 144విద్యార్థులు పరీక్ష రాయగా 143మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి రవికుమార్ తెలిపారు. జయ్యారం పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాలల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఇనుగుర్తి గురుకుల బాలికలు

### కార్పొరేట్‌ను తలదన్నేలా.. గురుకుల ఆణిముత్యాల సత్తా

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ జయశ్రీ

ఇనుగుర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

పల్లెటూరి పిల్లలు.. అందులోనూ ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థినులు.. కానీ వారి లక్ష్యాలు మాత్రం ఆకాశమే హద్దు అన్నట్లుగా ఉన్నాయి. సౌకర్యాల లేమిని సాకుగా చూపకుండా, అక్షరాన్నే ఆయుధంగా మలుచుకుని ఇనుగుర్తి గురుకుల పాఠశాల విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల ఈ ఏడాది అపూర్వ ఘనతను సొంతం చేసుకుంది. పరీక్షలకు హాజరైన 72 మంది విద్యార్థినులకు గాను, 72 మందీ గట్టెక్కి నూరు శాతం (100!!) ఉత్తీర్ణతతో విద్యాక్షేత్రంలో విజయదుందుభి మ్రోగించారు. ఈ అద్భుత విజయ ప్రస్థానంలో కొందరు విద్యార్థినులు మెరిసే తారల్లా నిలిచారు. 600 మార్కులకు గాను ఏకంగా 546 మార్కులు కొల్లగొట్టి అనన్య పాఠశాల టాపర్‌గా అవతరించింది. నేను సైతం అంటూ నందిని, ప్రవళిక చెరో 543 మార్కులతో అనన్యకు గట్టి పోటీ ఇచ్చి తమ మేధస్సుకు పదునుపెట్టారు. ఇదొక్కటే కాదు, ఈ బడిలో ఏకంగా 33 మంది విద్యార్థినులు 500 కు పైగా మార్కులు సాధించి కార్పొరేట్ స్కూళ్లకు సైతం సవాల్ విసరడం విశేషం. ఈ చారిత్రక ఘట్టం వెనుక విద్యార్థినుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం దాగి ఉన్నాయి. పిల్లల అసాధారణ ప్రతిభపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం పరీక్షల్లో సాధించిన విజయం కాదు, ఇనుగుర్తి గడ్డకే తలమానికం. 72 మందికి 72 మంది పాస్ అవ్వడమే కాకుండా, భారీ స్కోర్లు సాధించడం మా ఉపాధ్యాయుల సమిష్టి కృషికి, విద్యార్థుల క్రమశిక్షణకు నిదర్శనం అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఈ విద్యార్థినులు, కార్పొరేట్ విద్యాసంస్థలకే దీటుగా రాణించడం పట్ల గ్రామ సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## పది ఫలితాల్లో సత్తా చాటిన ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన ఎంఈవో రూపారాణి

### హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

ఇనుగుర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఇనుగుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన ఈ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల సత్తాను చాటిచెప్పారు. ఈ ఫలితాలలో.. ముఖ్యంగా ఏ. ఉదిత్ 533 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ముందంజలో నిలవగా, వి. వర్షిత్ 528 మార్కులు, ఎన్. జగదీశ్వర్ 527 మార్కులు సాధించారు. అలాగే ఎం. నవ్య 514 మార్కులు, కె. రాజ్ కుమార్ 505 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరు తెచ్చిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి రూపారాణి ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతోందనడానికి ఈ విద్యార్థుల ఫలితాలే నిదర్శనమని ఆమె కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల వారి తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు దార్ల రాంమూర్తి, కన్నా సాంబయ్య, నాగేశ్వర్ రావు, దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, బొబ్బిలి మహేందర్ రెడ్డి, గంజి రాజేందర్ రెడ్డి లు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల నిరంతర కృషి, విద్యార్థుల అకుంఠిత దీక్ష వల్లే ఈ అత్యుత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు.



## పది ఫలితాల్లో 99. 08 శాతం ఉత్తీర్ణత

నెల్లికుదురు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పది ఫలితాల్లో నెల్లికుదురు మండలం 99. 08 ఉత్తీర్ణత శాతాన్ని సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆంగోత్ రాందాస్ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఏడు పాఠశాలల నుండి మొత్తం 326 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో 323 మంది ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు. మండలంలోని నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆలేరు, నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు కేజీబీవీ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు మండల కేంద్రం నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గంగిశెట్టి అక్షయ 560 మార్కులతో మండల టాపర్గా నిలిచినట్టు ఎంఈఓ తెలిపారు. అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయు లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కాంటాలు ప్రారంభించాలని రైతుల ధర్నా

నెల్లికుదురు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

మండలంలోని మునిగలవీడు గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు గ్రామంలో నెలకొన్న రాజకీయ కారణాలవల్ల కాంటాలు నిర్వహించకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై ఆగ్రహించిన రైతులు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ తొర్రూర్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు మాట్లాడుతూ రైతుల ధాన్యం మార్కెట్లో కి తీసుకువచ్చి రోజులు గడుస్తున్న అధికారులు కాంటాలు నిర్వహించకుండా జాప్యం చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అకాల వర్షాలు వస్తే రైతులు ఆరు కాలం కష్టించి పండించిన పంట నీటిపాలవుతుందని దానికి ఎవరు బాధ్యత వేస్తారన్నారు తక్షణమే అధికారులు స్పందించి కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు నల్లాని ప్రవీణ్ రావు, రైతులు పాల్గొన్నారు



## బెల్లి లలితక్క పోరాటం యువతకు ఆదర్శం

నెల్లికుదురు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమ నాయకురాలు తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క పోరాట జీవితం యువతకు ఆదర్శమని శ్రీరామగిరి సర్పంచ్ మాదరి ప్రశాంత్ అన్నారు బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడారు ఆమె ఆశయాలు నేటి సమాజానికి యువతకు ఆదర్శం కావాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుగులోతు బాలాజీ ఉపసర్పంచ్ రామగిరి సుమన్ వార్డు సభ్యులు పోరండ్ల గణేష్, గొల్లపల్లి వేణు, జంజిరాల నరేష్, ఆంగోతు పంతులు గ్రామస్తులు సంద కృష్ణ, బెల్లి నరసయ్య, సోమిరెడ్డి, మద్దెల సమ్మయ్య పంజాల యాకన్న, రామగిరి సంతోష్, రాకేష్ సిబ్బంది వెంకట్రాంనరసయ్య, వెంకన్న బిక్షపతి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు



# తొర్రూరు వార్త

## రైతుల ఆగ్రహానికి దిగివచ్చిన అధికారులు

### ధాన్యం కొనుగోలు ప్రారంభం

నెల్లికుదురు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోలు చేయాలని మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన రైతులు గడిచిన రెండు రోజులుగా విడతల వారీగా మహబూబాబాద్, తొర్రూర్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు రైతుల ఆగ్రహానికి దిగివచ్చిన అధికారులు బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బొల్లికొండ చైతన్య నాగరాజు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా తహసిల్దార్ చందా నరేష్ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు రైతులు తమ ధాన్యాన్ని చెత్తాచెదారం లేకుండా తూర్పార పట్టుకుని మ్యాచర్ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు వేసవికాలం దృష్ట్యా రైతులకు త్రాగునీరు తోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం నరేంద్ర కుమార్ మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు , నల్లని పాపారావు, శ్రీరంగం శ్రీనివాస్, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు



## పాత మంచినీటి బావిని వినియోగంలోకి తీసుకొస్తాం

### బావిని వార్డు సభ్యులతో పరిశీలించిన సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్

ఇనుగుర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయానికి ముందున్న ఎస్సీ మాల బజారులో నిరుపయోగంగా ఉన్న మంచినీటి బావిని పునరుద్ధరించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు సర్పంచ్ తమ్మడపెల్లి కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ్మ తెలిపారు. ఆ బావిని పూడ్చివేయాలంటూ స్థానికులు కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదుపై ఎంపీడీవో సిఫార్సుల మేరకు బుధవారం వారు పాలకమండలితో కలిసి బావిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బావికి పటిష్టమైన గోడలు, పుష్కలమైన నీటి జల ఉన్నట్లు గుర్తించిన పాలకమండలి.. దానిని పూడ్చడానికి బదులుగా పునరుద్ధరించాలని తీర్మానించింది. బావిలోని చెత్తను, కలుషిత నీటిని తోడేసి శుభ్రం చేసి, భద్రత కోసం గ్రిల్స్ అమర్చి, కొత్తగా 5 హెచ్‌పీ మోటారును బిగించి ప్రజల వినియోగంలోకి తెస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవులపల్లి వెంకన్న, వేముల శ్రీనివాస్, బూర ఇస్తారి, నద్దునూరి ప్రశాంత్, చిన్నాల పరశురామ్, నకెరకంటి రమ, మాంకాళి అనూష, గాడుదుల సరిత, నూర్జహాన్, బిల్ కలెక్టర్ ఉమ్మగాని మధు పాల్గొన్నారు.



## కరెంటు బిల్లు అడిగే చంపుతామని బెదిరింపు

*సంగెం ప్రభాతవార్త:*

కరెంటు బిల్లు కట్టమని అడిగే చంపుతామని బెదిరించిన సంఘటన. వివరాల్లోకి వెళితే సంగెం మండల విద్యుత్ అధికారి జెఎల్ఎం జన్ను మధన్మోహన్ మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి బిల్లుల కలెక్షన్‌కి వెళ్లి గ్రామంలోని బిల్లులు కట్టని పెండింగ్‌లో ఉన్న వినియోగదారుల సర్వీస్ కనెక్షన్‌లు తొలగిస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన వెల్పుల ప్రశాంత్ ఇంటికి సంబంధించిన బిల్లు పెడింగ్ ఉండడంతో అతని సర్వీస్ నెంబర్‌పై ఉన్న సర్వీస్ వైర్ కట్ చేయడంతో వీరి ఇద్దరి మధ్య గొడవ జరగగా ఇట్టి విషయంపై ప్రశాంత్ మరియు శ్రీకాంత్ వీరిద్దరు కలిసి జెఎల్ఎం మధన్మోహన్‌ను నానవిధలుగా దుషిస్తూ నిన్ను ఏ నాటికైన చంపుతామని బెదిరించడంతో ఉద్యోగి మధన్మోహన్ వీరిద్దరిపై సంగెం ఎస్ఐ వంశీకృష్ణకు ఫిర్యాదు చేయడంతో ప్రశాంత్, శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసామని ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఎవరైన ఆటకం కలిపించనట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటూ కేసు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

## పదో తరగతి ఫలితాల్లో మేధా ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

*కాజీపేట్ ఏప్రిల్ 29(ప్రభాతవార్త)*




మండల్‌హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రహమత్ నగర్ లోని మేధా ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమయ్యారు. ఈ ఫలితాల్లో పి.జయ చక్ర రా 562/600 మార్కులతో ప్రథమ స్థానం, ఎం.సాత్విక్ 503/600 మార్కులతో ద్వితీయ స్థానం, సాధించారు. పాఠశాల, చైర్మన్,ప్రిన్సిపాల్, డాక్టర్,వి.మధుకర్ రెడ్డి,దివ్య శృతి రెడ్డి, వీరినిఅభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగానే ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు.

## డీఎస్పీగా పదోన్నతి పొందిన హనుమకొండ ట్రాఫిక్ సిఐ జి. సీతా రెడ్డి

*ఏప్రిల్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

వరంగల్ కమిషన్ రేట్ లో ముగ్గురు ఇన్స్పెక్టర్ లకు డిఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర జారీ చేసింది. పదోన్నతి పొందిన ముగ్గురిలో హనుమకొండ ట్రాఫిక్ సిఐ గొర్ల సీతారెడ్డి ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35 మంది ఇన్స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన హనుమకొండ సిఐ జి సీతారెడ్డి మాట్లాడుతూ



ఇన్ని రోజులు హన్మకొండలో ట్రాఫిక్ లో చేసిన వినూత్న మార్పులకు సహకరించిన హనుమకొండ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు ఇంతకాలం సహకరించిన తోటి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ హరిచంద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ కవిత

*ఇనుగుర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండల పరిధిలోని చీన్యా తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్, సోదరులు జాటోత్ రావోజీ నాయక్, రాంజీ నాయక్ ల మాతృమూర్తి, శతాధిక వృద్ధురాలు జాతోత్ దేవిలి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు కవిత మాలోత్ బుధవారం నాడు చీన్యా తండాలోని వారి నివాసానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా మృతురాలు జాతోత్ దేవిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తల్లిని కోల్పోయిన తీవ్ర దుఃఖంలో ఉన్న సర్పంచ్ హరిచంద్ నాయక్, సోదరులను, వారి కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. దేవిలి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి, పిఏసిఎస్, జిసిసిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే



భూక్య మురళీనాయక్ బుధవారం ప్రారంభించారు. మండలంలోని గూడూరు, అయోధ్యాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, బొల్లెపెల్లి, తీగలవేణి గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో, మచ్చర్లలో జిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ధాన్యం పండించిన రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శనాలను అనుసరించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించాలన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గౌడ కౌండిన్య సంఘం పరామర్శ

*ఇనుగుర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బొమ్మెర నర్సమ్మ కుటుంబాన్ని గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం నాయకులు



పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపత్కాలంలో ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ సంఘం తరఫున రూ. 2,500 తక్షణ ఆర్థిక సాయాన్ని మృతురాలి కుమారులు బొమ్మెర వెంకన్న, వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు బొమ్మెర మహేష్, సిద్ధార్థలకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి భరోసా కల్పించడమే తమ లక్ష్య ్యమని, సంఘం ఐక్యత కోసం, ఆర్థిక బలోపేతం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం కోశాధికారి వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీకాంత్, బుర్ర సందీప్ పాల్గొన్నారు.




## గంగారం మండలంలోని పదవ తరగతి విద్యార్థుల ఘన విజయం

*గంగారం ఏప్రిల్ 29,ప్రభాతవార్త*

గంగారం మండలం లో 202526 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు 94 మంది పరీక్షలకు హాజరుకాగా 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారురెండవసారి గంగారం మండలం పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు మండల టాపర్ గా గుండగాని హవిష 578,మార్కులు సాధించగా, గుండగాని రిషిత, 574 మార్కులు సాధించింది , ఆలూరి సువిష్ణ 560,మార్కులు సాధించి కేజీబివి లో మొదటి స్థానం లో నిలిచారు మండల పరిధిలో పది లో వందకు వంద శాతం ఉతిర్ణత సాధించినందుకు మండల ప్రజలు హార్షం వ్యక్తం చేసారు ఈ విజయానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందమునకు మండల విద్యాశాఖ అధికారి తో పాటు పలువురు అభినందనలు తెలిపారు

## పురుగుల మందు తాగి మృతి

*గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త*

మండలంలోని భూపతి పేట గ్రామానికి చెందిన గాజబోయిన ఎల్లమ్మ (54) మంగళవారం రాత్రి తమ ఇంట్లో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. ఆమె గత కొన్ని సంవత్సరాలుగా కడుపులో నొప్పితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకున్నప్పటికి తగ్గకపోవడంతో నొప్పిని భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి కొడుకు క్రాంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎస్ఎస్‌సిలో ప్రభుత్వ విద్యాసంస్థల హవా

### మండలంలో 99.6 శాతం ఉత్తీర్ణత

*గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త*

ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. గురుకుల విద్యాలయానికి చెందిన విద్యార్థులో ఒకకు మండల టాపర్‌గా నిలవగా మరొకరు తృతీయ స్థానం సాధించారు. స్థానిక ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థి మండల రెండవ స్థానంలో నిలిచారు. మండలంలోని 13 ప్రభుత్వ విద్యా సంస్థల నుండి, ఒక








ప్రైవేటు పాఠశాల నుండి మొత్తం 508 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు హాజరు కాగా అందులో 506 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న గుమ్మడూడు మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల విద్యాలయ విద్యార్థిని ఇ వర్షిత 572 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా దామరవంచ గిరిజన బాలుర గురుకులం విద్యార్థి గుగులోతు చరణ్ 565 మార్కులతో మూడవ స్థానంలో నిలిచాడు. గూడూరులోని అరవింద విద్యాలయానికి చెందిన కె ఉజ్వల 568 మార్కులతో మండల సెకండ్ టాపర్‌గా నిలిచింది. సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి, అయోధ్యాపురం హైస్కూల్‌కు చెందిన ఒక విద్యార్థి మాత్రమే పరీక్షల్లో ఫెయిల్ కాగా మచ్చర్ల, గూడూరు బాలికలు, గూడూరు బాలురు, పొనుగోడు, తీగలవేణి జెడ్పీ ఉన్నత పాఠశాలల నుండి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకులం, ఎహెచ్ఎస్ చంద్రుగూడెం బాలికలు, ఎహెచ్ఎస్ గూడూరు, మట్టెవాడ బాలుర పాఠశాలల నుండి కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

# కాళేశ్వరంలో వైభవంగా సరస్వతి నది అంత్య పుష్కరాలు

**సచివాలయంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు**

**మే 21 నుండి జూన్ 1 వరకు పుష్కర వేడుకలు**




మహాదేవపూర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి నది అంత్య పుష్కరాల గోడ పత్రికలను రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి ఈ పోస్టర్లను విడుదల చేశారు. మే నెల 21వ తేదీన ప్రారంభమై జూన్ 1వ తేదీ వరకు ఈ సరస్వతి నది అంత్య పుష్కరాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దక్షిణ గంగగా పిలవబడే గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నదుల త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరానికి పుష్కరాల వేళ భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు పుణ్యస్నానాల కోసం ఘాట్లు, తాగునీరు, వసతి మరియు భద్రతా పరమైన ఏర్పాట్లపై ఇప్పటికే జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోందని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, ధార్మిక సలహాదారు గోవింద హరి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఆర్.జె.సి రామకృష్ణారావు పాల్గొన్నారు. వీరితో పాటు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, ఆలయ చైర్మన్ మోహన్ శర్మ, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# పంట పండించడం ఒక ఎత్తు అయితే విక్రయించడం మరో ఎత్తు

**-ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల దీనస్థితి**

**-20రోజులుగా ధాన్యం కొనుగోలు చేయని కొనుగోలుకేంద్రం నిర్వహకులు**

**-అకాల వర్ష భయంతో రైతన్నల ఆందోళన**

**-తేమసాకుతో మిల్లర్లు బస్తాకు రెండు కేజీలు కట్ చేస్తున్న వైనం**

**-కనీస వసతులు పాటించని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం పండించిన రైతుల పరిస్థితి కొనుగోలు కేంద్రాల్లో దయానియంగా మారింది. రైతు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించి పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే కేంద్రాల నిర్వహకుల తీరుతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండించిన పంటను కొనుగోలు కేంద్రం నిర్వహకులు ఏదో ఒక సాకుతో రోజుల తరబడి పంటను కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వేసవికాలం సమీపించడంతో రైతు ఉదయం నుండి సాయంత్రం వరకు కొనుగోలు కేంద్రాల వద్ద వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడంతో రైతులు చెట్ల నీడను ఆశ్రయించి సమీప దుకాణాల్లో నీటిని కొనుగోలు చేసుకొని త్రాగాల్సిన పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ తమ ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక టెంట్/షెడ్, కూల్ వాటర్ క్యాన్, మరుగుదొడ్లు, కూర్చీలు ఉండాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు కల్పించకుండా నిర్వహకులు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మహబూబాబాద్ శివారు శనిగపురం చర్చి వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో సరైన సమయంలో ధాన్యం కొనుగోలు చేయక గత 20రోజులుగా రైతులను కొనుగోలు కేంద్రం నిర్వహకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొనుగోలు చేయాలని రైతు కోరగా బస్తాలు అందుబాటులో లేవని, ధాన్యంలో తేమశాతం లేదని ఏదో ఒక సాకుతో రోజుల తరబడి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు వేసవిలో అకాల వర్షాలు ఎప్పుడు పడుతాయోనని బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారని, వస్తుందని తాము కష్టించి పండించిన పంట నీటిపాలు అవుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి పంట జిల్లాలో రైతులు 1లక్ష 53వేల ఎకరాల్లో వరి సాగు చేయగా 3లక్షల 67వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 209కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో సహకార సంఘం 150, ఐకెపి ద్వారా 50, మెప్మా, జిసిసి ద్వారా 9కేంద్రాలు ఉండగా ఇప్పటి వరకు 91కేంద్రాలు మాత్రమే ప్రారంభమైనట్లు సమాచారం. మిగిలిన కేంద్రాలను వారం రోజుల్లో ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తీరా ధాన్యం పంటను కాంటా పెట్టి మిల్లర్లకు పంపించగా అక్కడ మిల్లర్లు తేమ సాకుతో ప్రతి బస్తాకు రెండు కేజీలను కట్ చేస్తామని చెప్పడంతో రైతులు కుదేలవుతున్నారు. గత 20రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోస్తే తేమశాతం ఎలా తగ్గుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి ఎలాంటి కటింగ్ లేకుండా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

**-కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి: ఈరునాయక్(రైతు)**



పండించిన ధాన్యం విక్రయానికి కొనుగోలు కేంద్రానికి తీసుకవస్తే తేమ సాకుతో గత 20రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతు ఈరు నాయక్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మిల్లర్లు బస్తాకు 2కేజీలు కట్‌చేస్తామని చెబుతున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని రైతు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రంలో కనీస మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో చెట్ల కింద కూర్చుంటున్నామని, త్రాగునీటిని కూడా కొనుగోలు చేసుకుంటున్నామని రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి మిల్టన్ ప్లాస్క్, కూలింగ్ గ్లాస్‌ల పంపిణీ

**-జిల్లా ఎస్పీ శబరీష్**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్29,ప్రభాతవార్త:



వేసవి దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులను గమనించిన జిల్లా ఎస్పీ శబరీష్ సిబ్బందికి ఊరటగా ట్రాఫిక్ పోస్ట్‌వద్ద కూలింగ్ సిస్టమ్ ఏర్పాటుతోపాటు మిల్టన్ ప్లాస్క్, కూలింగ్ గ్లాస్‌లను జిల్లా ఎస్పీ శబరీష్ సిబ్బందికి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం తీవ్ర ఎండల్లోనూ అంకితభావంతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యం కాపాడడం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. వేసవిలో హీట్ స్ట్రోక్, డీ హైడ్రేషన్ వంటి సమస్యలను నివారించేందుకు జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై అరుణ్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది రాంచంద్రు, భాస్కర్, పాపాలాల్, వెంకన్న, రామకృష్ణ, మోహన్ పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మరిపెడ,ఏప్రిల్29,ప్రభాతవార్త:



మండలంలోని తెలంగాణమోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రభుత్వం ప్రకటించిన పదోవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 94మంది విద్యార్థులకు గాను 94మంది ఉత్తీర్ణత సాదించారు. ఈ ఫలితాల్లో నందిని 572 మార్కులు సాదించి మండల టాపర్‌గా నిలిచారు. చరణ్ 565, తీర్థ 561మార్కులు సాదించిన ప్రతిభ చాటారు. పాఠశాలలో మరో 31మంది 500 లకు పైగా మార్కులు సాదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# బాలల భద్రత మత్తుపదార్థాలపై అవగాహన

జనగామ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డీసీపీ రాజమహేందర్ నాయక్ ఆధ్వర్యంలో సీఐ సత్యనారాయణ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఏహెచ్‌టీయూ, డ్రగ్ కంట్రోల్ బృందం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి పెంబర్తి మహాత్మా జ్యోతిరావు పూలే కళాశాలలో "బాలల భద్రత - మత్తు పదార్థాలకు నో చెప్పండి" అంశంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల రక్షణ, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, వాటి నివారణ చర్యలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం, అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, ఆన్‌లైన్ మోసాల నివారణ, వ్యక్తిగత సమాచార రక్షణపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, బాధ్యతాయుత పౌరులుగా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వీపర్ సానిటైజర్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునికి వినతి

రామగిరి ప్రభాతవార్త:



మంథని జెఎన్టి యు కాలేజీలో స్వీపర్ మరియు సానిటైజర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కు మహిళ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా పెరిగిన వీ డి ఏ (వేరియబుల్ డియర్‌నెస్ అలవెన్స్)ను ఇప్పటివరకు చెల్లించకపోవడం దురదృష్టకరమని తక్కువ వేతనాలతో కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు రావలసిన హక్కులను కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి కార్మికుల సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారుఈ కార్యక్రమం లో ఐఎన్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న తోపాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## వేసవి కాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన జి.యం.లు

రామగిరి ప్రభాతవార్త



వేసవికాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 202627 సంవత్సరానికి గాను స్థానిక రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణం నందు 18 సంవత్సరాల లోపు ఉన్న సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం నిర్వహించనున్న వేసవికాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని బుధవారం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీరక దారుఢ్యం కోసమే కాకుండా, మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయని అన్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సింగరేణి సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఉద్యోగుల కోసమే కాకుండా వారి పిల్లల కోసం కూడా ఇలాంటి కార్యక్రమాలు గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

### ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు చేపట్టాలి

### గుండారం ఐకెపి సెంటర్, ఎన్.ఆర్.ఈజీ.ఎస్ (ఎస్సారెస్పీ కెనాల్) పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**రామగిరి ప్రభాతవార్త** జిల్లాలో నాణ్యమైన ధాన్యం సేకరణను



వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.కమాన్‌పూర్ మండలంలోని గుండారం ఐకెపి సెంటర్‌ను, ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ధాన్యం సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ మంది హమాలీ కార్మికులను సమకూర్చి వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా రైతులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కాళిందిని, ఎంపీడీవో ప్రియాంక, ఏపీవో లావణ్య, సర్పంచ్ జంగిల్ పోశాలు ఉప సర్పంచ్ రాజేందర్ , సిబ్బంది ఉన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన ముత్తారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

### మండల వ్యాప్తంగా 94 శాతం ఉత్తీర్ణత నమోదు

**ముత్తారం, ప్రభాతవార్త:** పది ఫలితాల్లో ముత్తారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ముత్తారం మండల విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణతతో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. మండల వ్యాప్తంగా మొత్తం 233 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 219 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లో బాలికలు 98 శాతంతో ముందంజలో ఉండగా, బాలురు 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సరస్వతి విద్యాలయం 100 శాతం ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలిచాయి. దరియాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని సిహెచ్.మాధురి 539 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, అదే పాఠశాలకు చెందిన ఎ.సంజన 522 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. పోతారం పాఠశాల విద్యార్థి ఈ.అజయ్ కుమార్ 525 మార్కులు, కస్తూరిబా పాఠశాల విద్యార్థిని పి.రేష్మ 524 మార్కులు, జి.రక్షిత 521 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. మిగిలిన పాఠశాలల్లో అడవి శ్రీరాంపూర్ 93.8 శాతం, ముత్తారం మెయిన్ స్కూల్ 80 శాతం, ఓడేడు 76.9 శాతం, ఖమ్మంపల్లి 75 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడం అభినందనీయమని విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## గవర్నమెంట్ ప్లీడర్ శ్రావణ్ కుమార్‌కు కలిసిన మాజీ సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ హైకోర్టులో నూతనంగా ఎన్నికైన సెక్రటరీ మరియు గవర్నమెంట్ ప్లీడర్ శ్రావణ్ కుమార్ ను మాజీ సర్పంచ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు బుద్ధార్తి నవీన్, అర్జున్, చైతన్య, హిమబాల ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామయ్యపల్లె (బుధవారం పేట) గ్రామానికి సంబంధించిన సమస్యలు గ్రామ అభివృద్ధి కోసం హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన విషయాన్ని బుచ్చయ్య పటేల్ వారికి తెలుపగా గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా తమ వంతు కృషి కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు.

## గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

రామగిరి ప్రభాతవార్త

రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు.ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ లోని సూపర్ బజార్ ఏరియాలో ఖాళీగా ఉన్న రూము లను కంపెనీలో రిటైర్మెంట్ అయిన వారికి కేటాయించడం, సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లో ఎర్ర మట్టిని పోయడం, ఐరన్ స్టేజ్ నీ సి.ఈ.ఆర్ క్లబ్ ముందుకు మార్చడం, వి.టి.సి లో ఉద్యోగులు కూర్చోడానికి పూర్తి స్థాయిలో ఫర్నీచర్ ఏర్పాటు చేయడం, కాలనీ లోని అంతర్గత రోడ్ల మరమ్మతులు చేయడం, మిగిలిన క్వార్టర్స్ బ్లాక్ లకు కూడా పెయింట్ వేయడం, సెక్యూరిటీ కార్యాలయం, ఓసిపి2 ఎస్!!డి, ఎలక్ట్రికల్ సెక్షన్ లో ఆర్.ఓ.ప్లాంట్ ను ఏర్పాటు చేయడం, ప్రమోషన్ విధానం లేటు కాకుండా ఇప్పటి వరకు ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయడం, స్క్రాప్ యార్డ్ ను ఏర్పాటు చేయడం, ఓ.సి.పి2 డ్రాగ్ లైన్, స్ప్రెడర్స్, క్రషర్ లను పని విధానం లోకి తీసుకోవడం లేదా వాటిని అమ్మడం, వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో భారీ యంత్రాలలో ఎ.సి.లు పనిచేయడం లేదని సదరు కాంట్రాక్టర్ కు తెలియ జేయడం, ఓ సి పి2 క్యాంటీన్, ఆఫీస్ మొదలగు వాటిలో నీటి సమస్య అధికంగా ఉండడం, జి.టి.హాస్టల్ లోని ఐదు రూములను కార్మికులకు ఇవ్వడం, లాంటి పది అంశాలపై చర్చించారు.

## పది ఫలితాల్లో దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

### ముత్తారం మండల టాపర్‌గా 539 మార్కులతో చిక్కుల మాధురి

**ముత్తారం, ప్రభాతవార్త:** పది ఫలితాల్లో ముత్తారం మండలంలోని



దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ముత్తారం మండల టాపర్‌గా 539 మార్కులతో దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని చిక్కుల మాధురి విజయ కేతనం ఎగరేసింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముత్తారం మండల విద్యాధికారి నలుమాసు హరి ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి ఆణిముత్యాల్లా మెరిశారని తెలిపారు. టాపర్లుగా నిలిచిన సి.హెచ్.మాధురి (539), ఎ.సంజన (522), కె తేజశ్రీ (517) మార్కులతో విశిష్ట స్థానంలో నిలిచారని వెల్లడించారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందాన్ని, సహకరించిన తల్లిదండ్రులను మండల విద్యాధికారి, ప్రిన్సిపాల్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## యూరియా వాడకం తగ్గించి సాగు ఖర్చులు తగ్గించుకోవాలి

### వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ టి.అర్చన, డాక్టర్ జె.రాజేష్

### హరిపురం గ్రామ పంచాయతీలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

ముత్తారం, ప్రభాతవార్త:

యూరియా వాడకం తగ్గించి సాగు ఖర్చులు తగ్గించుకోవాలి అని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ టి.అర్చన, డాక్టర్ జె.రాజేష్ రైతులకు సూచించారు. బుధవారం ముత్తారం మండలం హరిపురం గ్రామ పంచాయతీలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల జగిత్యాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వాడటం వల్ల సాగు ఖర్చు పెరుగుతుందని, దానిని తగ్గించుకోవాలని కోరారు. పంట మార్పిడి, అంతర పంటలు, ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు పాటించి రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలని కోరారు.



వ్యవసాయ విస్తరణ అధికారి జి.హారిక మాట్లాడుతూ రైతులు విత్తనాలు, రసాయన మందులు కొనేటప్పుడు రసీదులను భద్రపరుచుకోవాలని తెలిపారు. ఉద్యాన విస్తరణ అధికారి ఎ.రాజశేఖర్ మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులకు సబ్సిడీ రూపంలో విత్తనాలు, డ్రిప్, స్ప్రింక్లర్లు ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేయాలని రైతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి, ఏఈఓ హారిక, హెచ్.ఈ.ఓ రాకేష్, వార్డు సభ్యులు ఏజ్జ లత, తిరుపతి, రామంచె స్వరూప రాజేష్, అద్దూరి మోహన్, రైతులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీ ప్రగతి అద్భుత విజయం

రామడుగు, ప్రభాతవార్త :



మండలం లోని గోపాలరావుపేట శ్రీ ప్రగతి హై స్కూల్ విద్యార్థులు ఈ సంవత్సర పదవ తరగతి ఫలితాలలో అద్భుత విజయాన్ని సాధించారని,566 మార్కులతో నమిలికొండ కార్తిక్ ప్రథమ స్థానం సాధించగా,నునుగొప్పుల శృతి కీర్తన 564 మార్కులు, దూలం లక్ష్మీ కార్తిక 561 మార్కులు సాధించి ప్రతిభ చాటారని పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ అన్నారు.మొత్తం 30 మంది విద్యార్థులలో 20 మంది 500 పైగా మార్కులు సాధించడం పాఠశాలకి గర్వకారణమని విద్యార్థుల పట్టుదల, కృషి నిరంతర శ్రమ.ఈ విజయానికి కారణమని కరస్పాండెంట్ రాధాకృష్ణ తెలిపారు, హెడ్మాస్టర్ మునీందర్ రెడ్డి , డైరెక్టర్లు ఉపాధ్యాయులు విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని రామన్నపేట లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, మద్దుట్లలో ప్యాక్స్, మ్యాక్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రాత్రి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీ ఓ ఆమని, ఐకెపి ఎపిఎం దేవరాజ్ తో పాటు రామన్నపేట సర్పంచ్ వకులాభరణం మౌర్య, మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి తోపాటు పలువురు మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు,

## రైతులకు అవగాహన కల్పించేందుకు శాస్త్రవేత్తలతో సదస్సులు

### మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్

మల్యాల/ ప్రభాతవార్త



రాబోయే వాన కాలం పంటల సాగుకు రైతులను చైతన్యపరిచేందుకు గాను శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు, మే నెల 15 ,18,20,22 తేదీలలో క్లస్టర్ వారిగా ఉన్న రైతు వేదికలో ఆయా క్లస్టర్ పరిధి రైతులకు పలాస వ్యవసాయ పరిశోధన స్థానం సైంటిస్టులతో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, రాబోయే వాన కాలం లో రైతులు పంటల సాగుపై తీసుకోవలసిన మెలకువలు, సమగ్ర పంటల సాగు కార్యక్రమంలో భాగ ంగా, ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్, పంటల మార్పిడి, వరి సన్నాల సాగు, లోతుగా డ్రిప్ , పొలాల్లో అవశేషాల కాల్చివేతపై రైతులకు తగు సూచనలు సలహాలు అందిస్తారని, అంతేకాకుండా రాబోయే వానాకాలం లో నేల సారవంతత పచ్చిరొట్ట విత్తనాలకు సాగు, యూరియా వాడకం తగ్గించి నానో యూరియా వినియోగం వంటి అంశాలపై శాస్త్రవేత్తలు వివరిస్తారని వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు,

## శ్రీరామ మందిర నిర్మాణానికి శ్రీఅరుణహాస్పిటల్ విరాళం

మల్యాల/ ప్రభాతవార్త




మండల కేంద్రంలో భారీ ఎత్తున నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిరం నిర్మాణానికి గాను నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన నిధుల సేకరణలో భాగంగా జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీ అరుణ హాస్పిటల్ యాజమాన్యం డా, డాక్టర్ ఆగంతం నరేష్ కుమార్ స్వప్న, ముప్పటి వీరేందర్ సరిత, ముకుంద మహేష్ దివ్య లు రూ,1,25,116 విరాళాన్ని అందజేశారు, కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎల్లాల జనార్దన్ రెడ్డి తోపాటు నేరెళ్ల భూమారెడ్డి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, కుందారం శంకర్, తాటిపాముల జగదీశ్వర్, గాండ్ల వేణుగోపాల్, పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు,

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు పెద్దకుంటపల్లి హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో, మల్లంపల్లి గ్రామం లో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వారి వెంట బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఇంధన కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

### కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్

మల్హర్ రావు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల పెట్రోల్ బంకులలో బుధవారం కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆకస్మిక తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ పెట్రోల్ బంక్ యజమానులు ఎవరైనా డీజిల్ గాని పెట్రోల్ కానీ స్టాక్ ఉంచుకొని స్టాక్ లేదని బోర్డు పెట్టి కృత్రిమ ఇంధనం కొరతను సృష్టిస్తే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి , బంకును సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రస్తుతం మండలంలో ఎలాంటి ఇంధన మరియు గ్యాస్ కొరత లేదని ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురికావాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ప్రజలు అపోహలు నమ్మి తమ అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చెయ్యరాదని సూచించారు.



## పదో తరగతి ఫలితాల్లో జిల్లా టాపర్ గా ఆదర్శ

### రాష్ట్రస్థాయి మార్కులు 590తో సత్తా చాటిన మనోజ్ఞ

కాటారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని అలిపిరెడ్డి మనోజ్ఞ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచింది. 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి భూపాల్ పల్లి జిల్లా టాపర్ గా నిలిచింది. అదేవిధంగా గౌతకృష్ణ 582, ఆరాధ్య 577, సాయి చరణ్య 576, తనీష్ 576, యాష్విక 575, చరణ్ 575, స్మిత 574, హర్షవి 573, మాధుర్య 570, 550 మార్కులకు పైగా 15 మంది, 500లకు పైగా మార్కులు 45 మంది, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మనోజ్ఞ సాధించిన ఈ ఘనతతో పాఠశాలపై మరింత బాధ్యత పెరిగిందని పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కష్టపడి ఈ ఫలితాన్ని సాధించినట్లు మనోజ్ఞ తెలిపింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కాటారం కూడలిలో బాణ సంచాలు పేల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు. మనోజ్ఞను జిల్లా విద్యాధికారి రాజేందర్, మండల విద్యాధికారిని శ్రీదేవి, పలువురు అభినందించారు.

## కేజీబీవీ గణపూర్ ప్రభంజనం

గణపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

గణపురం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం లో 10 క్లాస్ కు చెందిన విద్యార్థినిలు సాదు శ్రీజకు 545, కావటి అమ్ములు, 534, మూడు సుష్మిత, 531, మార్కులు వచ్చాయి. 500 పైగా 8 మందికి మార్కులు వచ్చాయి. 100శాతం రిజల్ట్ వచ్చాయని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గుజ్జుల లావణ్య తెలిపారు.

## రేగొండ మండల టాపర్‌గా వాణి విద్యానికేతన్ విద్యార్థిని

### పదిలో మండలంలో 100శాతం ఉత్తీర్ణత

రేగొండ,ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



202526 విద్య సంవత్సరం నకు గాను వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని వంగ పల్లవి 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి మండల మొదటి ర్యాంక్ లో నిలిచారు. రేగొండ ఎంజెపి బాయ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి కె. అరవింద్ 566 మార్కులు సాధించి రెండవ ర్యాంకు పొందగా, అదే పాఠశాలకు చెందిన పి. రాజ్ కుమార్, డి.శివ రుత్విక్ లు 565 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మండల వ్యాప్తంగా ఉన్న 10 పాఠశాలల్లో 221 విద్యార్థులకు గాను 221 విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. 100!! ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలువురు ప్రశంసలు తెలుపుతున్నారు. మండల టాపర్ గా నిలిచిన వంగ పల్లవికి వాణి విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం శాలువతో సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్సార్

గణపురం,ఏప్రిల్,29,ప్రభాతవార్త,



గణపురం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం!! గణపురం మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా డి.ఎస్. ఓ.డి ఎం,సివిల్ సప్లై అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా జిల్లా స్థాయి డాన్స్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి 61 వ జన్మదిన వేడుకల సందర్భంగా వచ్చే నెల ఐదవ తేదీన బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లాస్థాయి డాన్స్ పోటీలు గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి , నియోజకవర్గ అధ్యక్షులు మాదాసి శ్రీనివాస్ నేతృత్వంలో జరుగుతాయని బుధవారం కార్యక్రమానికి సంబంధించిన డ్యాన్స్ పోటీల పోస్టర్ ఆవిష్కరణను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.. గండ్ర యువసేన నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి ఫలితాల్లో సెయింట్ మేరీస్ ప్రభంజనం

హసన్ పర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త.

బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో హసన్ పర్తి మండల కేంద్రంలో ఉన్న సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను, అత్యధిక మార్కులను సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపాడు. పాఠశాల నుంచి 38 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 100!! ఉత్తీర్ణత తో పాటు 578, 567, 565, 550, 549, 547 వంటి మార్కులతో ప్రభంజనం సృష్టించిందని ఆయన తెలిపాడు. 578 మార్కులు సాధించిన రిషికేష్ రెడ్డి ని ఆయన ప్రత్యేకంగా అభినందించాడు. 20 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించి పాఠశాల స్థాయిని నిరూపించారని కొని ఆడారు. విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి వారి ఉన్నతికి తోడ్పడిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఆయన అభినందించాడు. అదేవిధంగా తమకు అన్ని విధాలుగా సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం ఆయన కృతజ్ఞతలు తెలిపాడు

## జిల్లా లో మొదటి స్థానంలో జడ్పీహెచ్ఎస్ గట్లనర్సింగాపూర్ పాఠశాల విద్యార్థిని

భీమదేవరపల్లి: ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా గట్లనర్సింగాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో గట్లనర్సింగాపూర్ గ్రామానికీ చెందిన బొంతల సృజన 10వ తరగతి పరీక్షల ఫలితాలలో 600 మార్కులు గాను 577 మార్కులు సాధించి హనుమకొండ జిల్లా పరిషత్ విభాగములో జిల్లా 1స్ట టాపర్ గా నిలిచింది. కావేరి సీడ్స్ అధినేత గుండవరం వెంకట భాస్కర్ రావు సంతోషం వ్యక్తం చేసారు. గత 10 సంవత్సరాల నుండి గ్రామాన్ని దత్తత తీసుకున్న భాస్కర్ రావు ప్రభుత్వ పాఠశాలను కూడా దత్తత తీసుకోని సొంత నిధులు ఖర్చు పెట్టి ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో నిర్మించడమే కాకుండా ఇప్పటికి దాదాపు 1నెలకి 12లక్షలు ఖర్చు పెట్టి విద్యార్థులకు విద్యనందిస్తున్నందుకు గాను ఈరోజు పాఠశాల విద్యార్థిని జిల్లా టాపర్ కావటం తో పాటు పది మంది విద్యార్థులు ఐదువందల కు పైగా మార్కులు సాదించడం పట్ల భాస్కర్ రావు ,ప్రధానోపాధ్యాయుడు దోరి రమేష్ గారు, పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు. గట్లనర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్ విద్యార్థిని కలిసి గ్రామానికీ జిల్లా స్థాయిలో పేరు తెచ్చినందుకు అభినందించారు

## పది ఫలితాల్లో 'శారదా ' ప్రభంజనం



పరకాల ఏప్రిల్ 29 (ప్రభాత వార్త

)పదో తరగతి ఫలితాల్లో పరకాల పట్టణంలోని శారదా గురుకుల విద్యాలయ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు డివిజన్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని తమ పాఠశాల కీర్తిని పతాక స్థాయికి చేర్చారు. శారదా గురుకుల ఉన్నత

పాఠశాలకు చెందిన మార్క విఘ్నేశ్వర్ 572/600, దుష్మ సిరివెన్నెల 569/600, పోతుగంటి సంజయ్ 567/600, యం.డి. గౌసియా సల్మా 566/600, కొంకటి రేష్వంత్ 560/600, గోరంటల రామ్ చరణ్ 559/600. ఇంకా 550 పైగా వచ్చిన విద్యార్థులు ఖి08ఖి మంది, 550 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులు 40 మందికి పైగా ఉన్నారు. అలాగే గణిత శాస్త్రంలో 100/100 సాధించిన మా విద్యార్థులు మార్క విఘ్నేశ్వర్,కర్రు ఋత్విక్, నల్ల రిషికేష్, పై విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ అభినందించి కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని మా పాఠశాల విద్యార్థులు నిరూపించారు అని అన్నారు. విద్యార్థులను శాలువాలతో సత్కరించారు.

## కమలాపూర్‌లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు

కమలాపూర్: ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల జాతర మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగింది. గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలతో గ్రామమంతా పండుగ శోభ సంతరించుకుంది. ప్రతి ఇంటి నుంచి మహిళలు సంప్రదాయ పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ వేడుకల్లో దళితవాడ నుంచి వచ్చే బోనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ సంప్రదాయం ప్రకారం దళిత కుటుంబం సమర్పించిన బోనాన్ని అమ్మవారికి ముందుగా సమర్పించిన తర్వాతే గౌడ కులస్తులు, ఇతర భక్తులు తమ బోనాలను అర్పించారు. దీపాలు వెలిగించి, బోనం ఎత్తుకుని ఆలయం చుట్టూ ప్రదక్షి ణలు చేస్తూ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పబ్బు సతీష్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు పెరుమల్ల గోపాల్ గౌడ్, కోశాధికారి కునూరు రవి గౌడ్, డైరెక్టర్లు జక్కు రాజు గౌడ్, పరకాల రవీందర్ గౌడ్, పబ్బు ఓదల్ గౌడ్, పెరుమల్ల రాజు గౌడ్, పబ్బు బిక్షపతి గౌడ్, జేరిపోతు లక్ష్మణ్ గౌడ్, నాయకులు బాలసాని రమేష్ గౌడ్, పెరుమాండ్ల పరుశరాములు గౌడ్, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

## కమలాపూర్‌లో మొక్కజొన్న రైతుల ధర్నా:

కమలాపూర్: ప్రభాతవార్త.



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మొక్కజొన్న రైతుల ఆగ్రహం మంగళవారం రోడ్డెక్కింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పది రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర నిరాశ, ఆవేదనకు లోనయ్యారు. పంటను కోసి కల్లాల్లో ఆరబెట్టి, అప్పు చేసి లారీల్లో కేంద్రానికి తీసుకొస్తే అధికారులు కొనేవారు లేక రోజుల తరబడి నిరీక్షి ంచాల్సి వస్తోందని రైతులు వాపోయారు. ఎండకు, వానకు పంట తడిసిపోతుందని, కిరాయిలు తడిసి మోపెడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సహనం కోల్పోయిన వందలాది మంది రైతులు హుజురాబాద్‌పర్కాల ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. "పంట కొనండి లేదంటే మా ఉసురు తగులుతుంది" అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపైనే కూర్చున్నారు. ధర్నా కారణంగా దాదాపు గంటన్నర పాటు రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఆర్టీసీ బస్సులు, లారీలు, ప్రైవేటు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న కమలాపూర్ ఎస్సై మధు తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ఈ క్రమంలో ఓ మహిళా రైతు తీవ్ర భావోద్వేగానికి లోనైంది. తన కష్టాన్ని ఎవరికీ చెప్పుకోవాలో తెలియక ఎస్సై మధు కాళ్లపై పడి బోరున విలపించింది. "అయ్యా, పది రోజుల నుంచి కేంద్రం చుట్టూ తిరుగుతున్నా. ఒక్క బస్తా కూడా కొనడం లేదు. అప్పులు చేసి పంట పండించినం. ఇప్పుడు ఈ పంట అమ్ముడు కాకపోతే మా బతుకులు ఏం కావాలి? మేము ఎవరికి చెప్పుకోవాలి?" అంటూ ఆమె కన్నీటి పర్యంతమైంది. ఆ మహిళ ఆవేదన చూసి అక్కడున్న రైతులు, పోలీసులు సైతం చలించిపోయారు. ఆ కన్నీళ్లు రైతుల దీనస్థితికి అద్దం పట్టాయి. అనంతరం ఎస్సై మధు రైతులకు నచ్చజెప్పారు. "మీ సమస్యను మేము అర్థం చేసుకున్నాం. వెంటనే మార్కెటింగ్ అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కొనుగోళ్లు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటాం. దయచేసి రోడ్డును ఖాళీ చేయండి" అని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నా విరమించారు. కేవలం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే సరిపోదని, నిర్ణీత సమయంలో గన్నీ బ్యాగులు, రవాణా సౌకర్యం కల్పించి కొనుగోళ్లు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారుల పాలై అన్నదాతకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన వ్యవసాయ వ్యవస్థలోని లోపాలను మరోసారి కళ్లకు కట్టింది.

## రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

ఆత్మకూరు ప్రభాతవార్త, ఏప్రిల్ 29



ఆత్మకూరు మండలంలోని నీరుకుల్లా గ్రామంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ అనుబంధంతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా రైతులు తక్కువ యూరియా వినియోగంతో సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, అవసరానికి మించి రసాయనాల వినియోగం చేయకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతిని అనుసరించడం ద్వారా సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే సాగునీటిని ఆదా చేయడం, మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేసి అధిక ఆదాయం పొందడం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించడం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం పొందడమే కాకుండా భూమి సారాన్ని కూడా కాపాడవచ్చని వివరించారు. సేంద్రియ వ్యవసాయ విధానాల వల్ల కలిగే ప్రయోజనాలను శాస్త్రవేత్తలు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డా. శివకృష్ణ, డా. జి. ప్రజ్ఞ, మండల వ్యవసాయ అధికారి పి. యాదగిరి, ఏఈఓ నరేష్, కళాశాల విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేయాలి

భీమదేవరపల్లి :ఏప్రిల్ 29(ప్రభాత వార్త



)హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భీమదేవరపల్లి గ్రామ అభివృద్ధి, రైతు సంక్షేమం, విద్య, వైద్యం మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, నాయకులు సమన్వయంతో వ్యవహరించాలి. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలి. వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. ప్రతి గ్రామంలో నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. జూన్ నెలలో ప్రారంభం కానున్న 'బడిబాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని "మీ బడి మీ బాధ్యత" అనే భావనతో గ్రామస్తులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యం. ప్రతి మండలానికి ఒక మెడికల్ కాలేజీని దత్తతగా కేటాయించామని, గ్రామాల్లో రెగ్యులర్‌గా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. మొదటి విడతలో మంజూరైన 450 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశించినట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి అక్రమాలు జరగకుండా ప్రతి వార్డులో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకుని, దొంగ ఓట్ల నమోదు కాకుండా అప్రమత్తంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షి ంచాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, జక్కుల అనిల్ యాదవ్, పూస కోయిల ప్రకాష్ , పిడిశెట్టి కనకయ్య, పూరి రవీందర్, మాడుగుల సంపత్ కుమార్, డబ్బా శంకర్, అశోక్ ముఖర్జీ , కేడం లింగమూర్తి, గుడికందుల రాజు, నారగోని నరేందర్, ఏఎంసీ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.